అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 25 మార్చి 2023 పేజీలు : 04

కన్నుమూసిన కమ్యూనిస్టు నేత..!

- కమ్యూనిస్టు భావాలకు ఆయన ఓ కంచుకోట
- ఉద్యమాలే ఊపిరిగా జీవించిన వీకే వెంకట్రామిరెడ్డి

తాడిపత్రి, మార్చి 24, ప్రభాతవార్త:
స్వచ్ఛత, నిక్కచ్చితనం కోసం నిలబడుతూ ఉద్యమాలే ఊపిరిగా జీవనం సాగించిన ప్రముఖ కమ్యూనిస్టు నేత వీకే వెంకట్రామిరెడ్డి(87) శుక్రవారం ఉదయం అనంతపురంలో కన్నుమూశారు. యాడికి మండలం వేములపాడుకు చెందిన ఆయన కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ అనంతపురంలో ఉంటున్నారు. 87 ఏళ్ల వయసులో ఆయన ఉద్యమ ఊపిరి వదిలారు. ఆయన మృతదేహాన్ని స్వగ్రామం వేములపాడుకు తరలించగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే తన సంతాపాన్ని తెలియజేశారు. వేములపాడు గ్రామ సర్పంచిగా, సింగిల్‌విండో


వీకే వెంకట్రామిరెడ్డి(87)

అధ్యక్షులుగా రెండు సార్లు ఏకగ్రీవంగా ఎన్నికై ప్రజలకు, రైతులకు వీకే చేసిన సేవలను ఎమ్మెల్యే కొనియాడారు. పలువురు కమ్యూనిస్టులు ఆయన మృతికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

:ఆయన వ్యక్తిత్వం స్ఫూర్తిదాయకం..!
ప్రముఖ సీనియర్ కమ్యూనిస్టు నేత వీకే ఆదినారాయణరెడ్డి తమ్ముని కుమారుడైన వీకే వెంకట్రామిరెడ్డి వ్యక్తిత్వం స్ఫూర్తిదాయకమని పలువురు కమ్యూనిస్టులు అభిప్రాయపడ్డారు. విద్యార్థి దశలోనే కమ్యూనిస్టు భావజాలం పట్ల ఆకర్షితులైన వీకే వెంకట్రామిరెడ్డి నరసరావుపేటలో ఇంటర్మీడియట్, విజయవాడ ఎస్ఆర్ఆర్,సీవీఆర్ కళాశాలలో డిగ్రీ చదివిన(1955-58) కాలంలోనే అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్(ఏఐఎస్ఎఫ్) క్రియాశీలకంగా పనిచేశారు. ఈయనకు సహాధ్యాయులుగా ఉన్న పువ్వాడ నాగేశ్వరరావు, కొల్లి నాగేశ్వరరావులతో కలసి విద్యార్థి సమాఖ్య కార్యదర్శిగా ఉంటూ విద్యార్థుల ఉద్యమాల బలోపేతానికి విశేష కృషి చేశారు.

:స్థానికంగానూ తనదైన ముద్ర..!
తాడిపత్రి ప్రాంతంలో కమ్యూనిస్టు ఉద్యమ బలోపేతానికి, భూస్వామ్య పెత్తందార్లకు, అప్రజాస్వామిక పాలకులకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమాలను వీకే ముందుండి నడిపించారు. యాడికి కాల్పుల ఘటన సందర్భంగా కమ్యూనిస్టు వ్యతిరేక శక్తులకు ఎదురొడ్డి నిలిచిన ఘటన తాము మరవలేమంటారు స్థానిక కమ్యూనిస్టులు. 1983లో తాడిపత్రి మిగతా 4 లో

అధికారుల నిర్లక్ష్యమా.. ప్రజాప్రతినిధుల అలసత్వమా..

- మూతపడ్డ టెక్స్‌టైల్ పార్కు.. ఆందోళనలో నిరుద్యోగ యువత
- రూ.119.80 కోట్ల నిధులు వృధా.. పట్టించుకోని అధికారులు
- వైసీపీ ప్రభుత్వంలో పామిడి టెక్స్‌టైల్ పార్కుకు మహర్ధశ కలిగేనా..?

మూతపడ్డ టెక్స్‌టైల్ పార్కు (ఫైల్‌ఫోటో)

టెక్స్‌టైల్ పార్కులో టైలరింగ్ పరికరాలను పరిశీలిస్తున్న గంధం చంద్రుడు, తలారి రంగయ్య (ఫైల్‌ఫోటో)

పామిడి, మార్చి 24 ప్రభాతవార్త
అప్పటి కాంగ్రేస్ ప్రభుత్వంలో ప్రారంభమై లక్ష్యాన్ని చేరుకోకుండానే మూతపడ్డ టెక్స్‌టైల్ పార్కుకు ప్రస్తుత వైసీసీ ప్రభుత్వంలోనైనా మహర్ధశ కలిగేనా.. అన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించాలన్న ఉద్దేశ్యంతో అప్పటి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ఆనం రాంనారాయణరెడ్డి, అప్పటి పార్లమెంట్ సభ్యులు ప్రస్తుత అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి, అప్పటి టెక్స్‌టైల్ పార్కు డిప్యూటీ డైరెక్టర్ ప్రసు ్తత అనంతపురం పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్య, అప్పటి శాసనసభ, శాసనమండలి ప్రభుత్వ విఫ్‌లు డాక్టర్ శైలజానాథ్, వై.శివరామిరెడ్డిలు రూ.119.80 కోట్ల వ్యయంతో నిర్మించిన టెక్స్‌టైల్ పార్కును ప్రారంభించగా కొంతకాలానికే మూతపడటం కారణంగా రూ.లక్షల విలువచేసే టైలరింగ్ పరికరాలు తుప్పు ప డ్డ ం త ం నా న్నా పట్టించుకునే నాథుడే క ర్వ వ య్యా ర న్న ఆరోపణలు బలంగానే వినిపిస్తున్నాయి. వస్త్ర పరిశ్రమలో నీ విజయ గాధను నీవే సృష్టించుకో.. అన్న సూక్తితో గ్రామీణ యువతకు టైలరింగ్‌పై శిక్షణ ఇస్తూ వారికి ఉద్యోగ అవకాశాలను కల్పించడం, స్వతహాగా వారే వ్యాపార రంగంలో రానించే విదంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా మండల పరిషత్ కార్యాలయం ప్రక్కన అప్పటి కాంగ్రేస్ ప్రభుత్వం అంగరంగ వైభవంగా టెక్స్‌టైల్ పార్కు ప్రారంభమైన విషయం తెలిసిందే. అధికారుల నిర్లక్ష్యమా.. లేక ప్రజా ప్రతినిధుల అలసత్వమా తెలియదు కానీ టెక్స్‌టైల్ పార్కు మూతపడటం ద్వార నిరు దో్యగ యువత ఆశలు అడియాశలు అయ్యాయి. టెక్స్‌టైల్ పార్కును నడిపించే దిశగా ఒక్కోసారి ఒకరిని ఇన్‌చార్జ్‌లుగా నియమించిన సంబందిత అధికారులు పర్యవేక్షణ మరువటం ఫలితంగా కొంతకాలానికే మూతపడిన సందర్భాలు కోకోల్లలు. గతంలో జాతీయరహదారి సమీపంలోని పామిడమ్మ దేవాలయం నందు నిర్వహించిన అప్పెరల్ సెంటర్‌ను స్థానిక మండల పరిషత్ కార్యాలయం ప్రక్కన రెండెకరాల స్థలంలో అప్పటి కాంగ్రేస్ ప్రభుత్వం దాదాపు రూ.2 కోట్ల నిధులను వెచ్చించి టెక్స్‌టైల్ పార్క్‌ను నిర్మించి అందులో అప్పెరల్ సెంటర్‌ను కొనసాగించడానికి చర్యలు చేపట్టింది. టెక్స్‌టైల్ పార్కును ఆర్భాటంగా ప్రారంభించిన అప్పటి కాంగ్రేస్ మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు అభివృద్ధిని సాదించి పామిడికి మంచి గుర్తింపును తీసుకొస్తామని ప్రకటించారు. అయితే గుర్తింపు సంగతి అటుంచుతే మొదట్లో కొన్ని గ్రూపుల వరకూ మోడ్రన్ డ్రెస్సుల తయారీపై శిక్షణ నిర్వహించి కాలక్రమేనా శిక్షణకు బ్రేక్ పడగా అభివృద్ధిని సాధించి గుర్తింపును తీసుకొస్తామని ప్రకటించిన వారంతా పట్టించుకున్న దాఖాలాలు లేవన్న విమర్శలు వినిపిస్తున్నాయి. వస్త్ర పరిశ్రమలో 100 శాతం ఉద్యోగం గ్యారెంటీతో ఆపరేటర్(బేసిక్),అపరేటర్(అడ్వాన్స్), ఫినిషర్స్ అండ్ ఫ్యాకర్స్, క్వాలిటీ చెక్కర్, మెషన్ టెక్నిషియన్, పర్‌ఫేస్ అర్నమెంటేషన్ తదితర కోర్సుల్లో శిక్షణ ఇచ్చి ఐదేళ్ళ కాలంలో నైపుణ్యత సాదించి టెక్స్‌టైల్‌పార్క్ అభివృద్ధికి కృషి చేస్తామని స్మార్ట్ ఏటిడిసి ఉన్నతాధికారులు చేసిన వాగ్దానాలు కాగితాలకే పరిమితం అయ్యాయి. ఈక్రమంలో అధికారాన్ని చేపట్టిన తెలుగుదేశంపార్టీ ప్రభుత్వం టెక్స్‌టైల్ పార్కులో అట్టహాసంగా తిరిగి శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించగా అదికూడా మూన్నాళ్ళ ముచ్చటగానే మారిపోయి నెలల వ్యవదిలో తిరిగి మూతపడటం గమనార్హం. టెక్స్‌టైల్ పార్కులో పరిశ్రమలను నెలకొల్పుటకు రూ.5 వేలకు 9 మంది వ్యాపారులు ఒక్కొక్కరు 7 సెంట్ల ప్రకారం స్థలాలను పొందారు. ఎన్‌ఓసి లేకపోవటంతో నిర్మాణాలు చేపట్టలేదని దాదాపు రూ.1.73 కోట్ల ప్రాజెక్టు అని రూ.1.20 కోట్ల నిదులు మంజూరు అయ్యాయని టెక్స్‌టైల్ పార్కును పరిశీలించిన అప్పటి టెక్స్‌టైల్ పార్కు డిప్యూటీ డైరెక్టర్ ప్రస్తుత అనంతపురం పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్య అప్పట్లో ప్రకటించారు. నిధులున్నా టెక్స్‌టైల్ పార్కు మూతపడటంలో ఆంతర్యమేమిటో అంతుపట్టని విధంగా తయారవ్వగా టైలరింగ్ శిక్షణ ప్రారంభం మూన్నాళ్ళ ముచ్చటగానే మిగిలిపోయింది. టెక్స్‌టైల్ పార్కు మూతపడటానికి నిర్వాహణ లోపమా.. అధికారులు మిగతా 4 లో

రైతుబజార్ నిర్మాణం కొరకు స్థలసేకరణ ప్రక్రియ వేగవంతం చేయండి

- చిరుధాన్యాల సాగును ప్రోత్సహించాలి - పాడి రైతులకు సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించండి - జిల్లాకలెక్టర్ బసంత్‌కుమార్

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

శ్రీసత్యసాయిజిల్లా,మార్చి 24, ప్రభాతవార్త ప్రతినిధి:
శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో రైతుబజార్ నిర్మాణానికై స్థలసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహజంచారు. ఈ సమావేశంలో కలెక్టర్‌తో పాటు జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు ఛైర్మన్ రమణారెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ ఆవుటాల రమణారెడ్డి మాట్లాడుతూ, ఈ క్రాప్ బుకింగ్ ప్రక్రియను పకడ్బందీగా త్వరితగతిన పూర్తి చేయాలని, ఇటీవల అకాల వర్షాలకు వివిధ పంటలు నష్టపోయిన రైతులను గుర్తించి క్షేత్ర స్థాయిలో సమగ్ర విచారణ జరిపి పంట నష్టాన్ని అంచనా వేయాలన్నారు. మార్కెట్ డిమాండ్‌ను బట్టి ఏ పంట సాగు చేయాలి, ఏపంటలు వేయకూడదో రైతులకు అవగాహన కల్పించాలని, 62 శాతం వ్యవసాయ అనుబంధ రంగాలపై ఆధారపడి ఉన్నారని, రైతుల విషయం అన్ని రకాలుగా సహకారం అందించాలని, రైతుభరోసా కేంద్రాల ద్వారా చిరుధాన్యాల సాగును ప్రోత్సహించాలని, చిరుధాన్యాల విత్తనాలను సబ్సిడీ ద్వారా అందించేందుకు కృషి చేయాలని, రాబోయే ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి విత్తనాల సరఫరా, ఎరువులు, పంటబీమా నమోద తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. సోమందేపల్లి మండలం, నక్కలగుంట హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ ద్వారా 150 మంది రైతులకు సాగునీరు అందించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. జిల్లా ప్రధాన కేంద్రంలో, మడకశిరలో రైతుబజార్ నిర్మాణానికి శ్రీకారం చుట్టాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ మాట్లాడుతూ, ఈ సంవత్సరంను అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించినందున రైతులకు చిరుధాన్యాల సాగుపై అవగాహన కల్పించి రైతులకు క్షేత్రస్థాయిలో సూచనలు, సలహాలు అందించాలన్నారు. ఒక సెంటు భూమి కూడా తప్పిపోకుండా పంటనమోదు పకడ్బందీగా నిర్వహించాలని, రబీ సాధారణ సాగు విస్తీర్ణం, ఈక్రాప్ బుకింగ్, ఎన్నిఎకరాలు చేయాల్సి ఉంది. పాటించాల్సిన అంశాలు, రైతుభోరసా కేంద్రాల్లో కియాస్కులు ద్వారా అందిస్తున్న సేవలు రైతులకు అందుబాటులోకి తెవాలని,ప్రతి రోజువాటిని వినియోగించాలని, గ్రామ సచివాలయాల్లోని మిగతా 4 లో

నిరుపేదలకు ఆపద్భాందవుడు పెరుమాళ్ళ జీవానందరెడ్డి

- గజరాంపల్లిలో ఘనంగా పిజేఆర్ జన్మదినోత్సవ వేడుకలు

పెరుమాళ్ళ జీవానందరెడ్డిని సత్కరిస్తున్న అభిమానులు, అభిమానుల మధ్య జన్మదిన కేక్‌ను కట్ చేస్తున్న పెరుమాళ్ళ జీవానందరెడ్డి.

పామిడి, మార్చి 24 ప్రభాతవార్త
సామాజికసేవ వైపుగా అడుగులు వేసిన పెరుమాళ్ళ జీవానందరెడ్డి తన సేవా కార్యక్రమాలను జిల్లా వ్యప్తింగా విస్తరింపజేసి నిరుపేదల ప్రజలకు ఆపద్భాం దవుడు, ఆరాధ్యవైవంగా మారిపోయాడని ఆయన అభిమానులు కొనియాడారు. తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు, పిజేఆర్ ట్రస్టు వ్యవస్థాపకులు పెరుమాళ్ళ జీవానందరెడ్డి జన ్మదినోత్సవ వేడుకలను పురష్కరించుకుని శుక్రవారం మండల పరిదిలోని గజరాంపల్లిలో టిడిపి నాయకులు, ట్రస్టు ముఖ్యులు, అభిమానుల ఆధ్వర్యంలో అభిమానులు 44 కేజీల కేక్‌కట్‌చేసి పెద్దఎత్తున సంబరాలను జరుపుకున్నారు. ఆడిగినా రూపాయి రుణం కూడా పుట్టని నేపద్యంలో కష్టమెచ్చింది ఆదుకోవాలని ఎవరైనా అడిగిన వెంటనే నేనున్నానంటూ ఆర్థికంగా ఆదుకుంటూనే వారి జీవిత గమ్యానికి భరోసా కల్పిస్తున్న పిజేఆర్ ట్రస్టు సేవా కార్యమ్రాలకు కేరాఫ్ అ డ్రస్‌గా మారిందన్నారు. సేవకు ప్రతిరూపంగా నిలుస్తున్న పెరుమాళ్ళ జీవానందరెడ్డికి ఆయురారోగ్యాలను ప్రసాదించాలని దేవుణ్ణి వేడుకుంటున్నట్లు వెల్లడించారు.

రాజకీయకంగా ఉన్నత పదవులను అధిరోహించాలి
టిడిపి సీనీయర్ నాయకులు, పిజేఆర్ ట్రస్టు వ్యవస్థాపకులు పెరుమాళ్ళ జీవానందరెడ్డి రాజకీయంగా ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. సేవకు ప్రతిరూపమైన పిజేఆర్ ట్రస్టు అందిస్తున్న సేవలు అమోఘం అన్నారు. నాడు నిరుపేదలను ఆదుకోవటమే లక్ష ్యంగా మొదలైన పిజేఆర్ ట్రస్టు వ్యవస్థాపకులు పెరుమాళ్ళ జీవానందరెడ్డి సేవా కార్యక్రమాలు ఆపదలో ఉన్నవారిని ఆదుకుంటూనే నేడు నిరుపేద ప్రజల జీవిత గమ్యానికి దారి చూపించే విధంగా కొనసాగుతుండటం గర్వించదగ్గ విషయం అన్నారు. ప్రతిమనిషిలో దాగివున్న నైపున్యాన్ని వెలికితీసి వారిని సేవా కార్యక్రమాల వైపు నడిపిస్తూ ప్రజాశ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తూ ఆపదలో ఉన్నవారికి ట్రస్టు ద్వార ఆర్థికంగా అదుకుంటూ అండగా ఉంటామని భరోసా కల్పిస్తున్నారని తెలియజేశారు. గజరాంపల్లిలో జన్మించి సామాజికసేవ వైపుగా అడుగులు వేసిన అయన తన సేవా కార్యక్రమాలను జిల్లా వ్యప్తింగా విస్తరింపజేసి నిరుపేదల ప్రజలకు ఆపద్భాందవుడు, ఆరాధ్యవైవంగా మారిపోయాడని వివరించారు. పిజేఆర్ ట్రస్టు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. టిడిపి శ్రేణుల సమస్యలపై తక్షణం స్పందిస్తూ వారికి అన్నివిధాల సహాయ సహకారాలను అందిస్తున్నారని ఈక్రమంలో టిడిపి బలోపేతానికి అహర్నిలు శ్రమిస్తున్నారని తెలియజేశారు. జిల్లా రాజకీయాలు ప్రత్యేకించి గుంతకల్లు నియోజకవర్గంపై దృష్టిని కేంద్రీకరించి పార్టీ పరంగా ఎలాంటి సమస్యలనైనా పరిష్కరిస్తూ కార్యకర్తల అభ్యున్నతికి పాటుపడుతూ రాబోవు ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారన్నారు. కార్యకర్తలకు ఎలాంటి సమస్యలెదురైనా వెంటనే స్పందిస్తూ వారికి అండగా నిలుస్తున్న పెరుమాళ్ళ జీవానందరెడ్డి భవిష్యత్తులో ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ ఆయనకు దేవుడు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని మనస్పూర్తిగా వేడుకుంటున్నట్లు వెల్లడించారు.

భవిష్యత్తు టిడిపిదే.. పెరుమాళ్ళ జోస్యం
భవిష్యత్తు తెలుగుదేశంపార్టీదే అని రాబోవు ఎన్నికల్లో పార్టీ విజయం మిగతా 4 లో

మంత్రిగా నారా లోకేష్ హయాంలో ఫేజ్ ఇండస్ట్రీస్ కు కారుచౌకగా కట్టబెట్టారు

- రామగిరి గ్రానైట్‌లో వెయ్యికోట్ల కుంభకోణం - బినామీ పేర్లతో రాప్తాడు, అనంతపురం రూరల్ మండలాల్లో కోట్లాది రూపాయల విలువైన భూములను బినామీ పేర్లతో దోపిడీ - విజిలెన్స్ ఎంక్వయిరీ జరపాలని స్పీకర్‌కు వినతి - అసెంబ్లీ జీరో అవర్‌లో ధ్వజమెత్తిన రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

అనంతపురం, మార్చి 24, ప్రభాతవార్త బ్యూరో :
గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో రాప్తాడు సమీపంలోని కోట్లాది రూపాయల విలువచేసే భూములను ఫేజ్ ఇండ్రస్టీస్‌కు అప్పనంగా దారాదత్తం చేశారంటూ శుక్రవారం అసెంబ్లీ జీరో అవర్‌లో రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ్ర ప్రకాష్‌రెడ్డి స్పీకర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా జీరో అవర్‌లో తోపుదుర్తి మాట్లాడుతూ నారా లోకేష్ పరిశ్రమల మంత్రిగా ఉన్నప్పుడు అనంతపురం నగర సమీపంలోని జాతీయ రహదారి పక్కన ఉన్న 28 ఎకరాల భూమిని ఫేజ్‌కు ఇచ్చారన్నారు. ఎకరం రూ 10 లక్షలకు కేటాయించడం జరిగిందన్నారు. 28 ఎకరాలు కేవలం రూ 2 కోట్ల 80 లక్షలకు 28 ఎకరాల భూమిని రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చారన్నారు. వాస్తవానికి ఆ భూమి ఎకరం రూ 4కోట్లు చేస్తుందని ఈ లెక్కన ఆ భూమి విలువ రూ 110 కోట్లు ఉంటుందన్నారు. ఆ సంస్థ మూడేళ్లలో ఆ భూమిని అమ్ముకునేలా జీవో సైతం ఇచ్చారన్నారు. 2016లో భూములు ఇచ్చినా 2019 వరకూ ఆ సంస్థ ఆ భూములవైపు కన్నెత్తి కూడా చూడలేదన్నారు. జీవో మీద, ఆ సంస్థ కేటాయించిన మిగతా 4 లో

లేపాక్షి వీరభద్రస్వామి ఆలయ హుండీ లెక్కింపు

హుండీని లెక్కిస్తున్న దృశ్యం

లేపాక్షి, మార్చి 24 ప్రభాతవార్త

పర్యాటక కేంద్రమైన దుర్గా, పాపనాశేశ్వర వీరభద్రస్వామి దేవాలయంలో శుక్రవారం ఆలయ పర్యవేక్షణ అధికారి ఇన్‌స్పెక్టర్ నరసింహ రాజులు, ఆలయ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ నరసింహమూర్తిల ఆధ్వర్యంలో గ్రామస్తులు హుండీని లెక్కించారు. ఈ సందర్భంగా 45 రోజులకు గాను 1,07,970 రూపాయల ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్య క్రమంలో గ్రామపెద్దలు ఎల్.రామచంద్రరావు, భక్తులు పాల్గొన్నారు.

ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

రాయదుర్గం మార్చి 24 ప్రభాతవార్త

మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ అధ్యక్షులు

ఏప్రిల్ 5న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బంగి శివ అధ్యక్షతన శుక్రవారం రాయదుర్గం పట్టణంలో సిఐటియూ రైతు వ్యవసాయ కార్మిక సంఘం కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో జీపుజాత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బంగి శివ రైతు సంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, సిఐటియూ రాష్ట్ర నాయకులు నాగభూషణం, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బాలరంగయ్యలు మాట్లాడారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సు అమలు చేయాలని రైతులకు పండించిన పంటలకు ప్రభుత్వం కొనుగోలు చేయాలని అన్ని పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని ఉపాధి కూలీలకు 200 రోజులు పని దినాలను , రోజు వేతనం రూ. 600 లు , వాటర్ వర్ క్స్ కార్మికులను రెగ్యులైజ్ చేసి కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని తదితర డిమాండ్ల సాధనకై జీపు జాత నిర్వహించడం జరిగిందన్నారు. కావునా ఢిల్లీలో 5వ తేదీ జరుగు జీపు జాత కార్యక్రమాన్ని విజయవతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ సీనియర్ నాయకుడు నాగరాజు, శంకర్, తిమ్మరాజు, ఎస్ఎఫ్ఐ నాయకులు లోకేష్, వంశీ మునిసిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రజా నాట్యమండలి కళాకారులు పాల్గొన్నారు.

తుంగభద్ర డ్యామ్ పై నిర్మిస్తున్న ఆపర్ భద్ర డ్యామ్ నిర్మాణం ఆపాలి-సిపిఐ

ఆపర్ భద్ర నిర్మాణం ఆపకపోతే అనంత జిల్లాకు త్రాగునీరు కరువు

రాయదుర్గం మార్చి 24 ప్రభాతవార్త

హెచ్ఎల్‌సీ ఆధునీకరణ పూర్తి స్థాయిలో పనులు చేపట్టాలని రాయదుర్గం సిపిఐ కార్యదర్శి నాగార్జున అన్నారు. తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ నుండి ఆధునీకరణ పనులలో లోపం వల్ల చివరి ఆయకట్టు వరకు నీరు అందే పరిస్థితిలో లేదు. తుంగభద్ర ప్రధాన ఎగువ కాలువకు 32.80 టిఎంసిల నీరు కేటాయింపులు ఉన్నాయి. దీనికి అదనంగా కెసి కెనాల్ డైవర్షన్ ద్వారా మరో 10 టిఎంసి నీరు జిల్లాకు రావాల్సి ఉంది. కానీ ప్రస్తుతం ఆ విధంగా జరగడంలేదు. కారణం తుంగభద్ర డ్యాం పూడిక కారణంగా డ్యాం నిలువ సామర్థ్యం 130 టిఎంసిల నుంచి 100 టిఎంసిలకు పడిపోయింది. అందువల్ల తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువకు ఆధునీకరణ పనులు ఆగిపోవడం వల్ల ఈ పరిస్థితి నెలకొంది. దీని వల్ల సాగు విస్తీర్ణం కూడా తగ్గుతుంది. తుంగభద్ర ఎగువ కాలవ మొత్తం 1,00060 వేల ఎకరాల ఆయకట్టు ఉంది. ఈసారి 85,398 ఎకరాలు మాత్రం సాగయింది. ఇందులో తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ అంటే కనేకల్, బొమ్మనహాల్, మండలాల పరిధిలో 15, 660 ఎకరాలు మాత్రమే సాగయింది. మొత్తంగా హెచ్ఎల్‌సీ ఆధునీకరణ పనులు చేపట్టకపోవడం వల్ల వర్షాలు వల్ల నీరు పెరిగినప్పటికీ సాగు తగ్గిపోవడం జరిగింది. ప్రభుత్వం స్పందించి ఆధునీకరణ పనులు చేపట్టాలి. ఇటువంటి పరిస్థితుల్లో తుంగభద్ర డ్యాంపై అప్పర్ భద్ర డ్యాం నిర్మాణం చేపడితే జిల్లాకు సాగు, తాగునీరు కూడా దొరకని పరిస్థితి నెలకొంటుందన్నారు. కావునా ఈ నిర్మాణాన్ని ప్రతి ఒక్కరూ వ్యతిరేఖించాలని ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ, జిల్లాలు కర్నూల్, కడప చిత్తూర్ తోపాటు ప్రధానంగా అనంతపురం జిల్లా ప్రజలకు అపర భద్ర డ్యాం నిర్మాణం గాని చేపట్టి పూర్తి అయితే ఇక్కడ ఉన్న ప్రజలు పూర్తిగా తాగునీరు సాగునీరు లేక గ్రామాలు వదలి కర్నాటక తెలంగాణ ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. కావునా ప్రతి ఒక్కరూ పార్టీలకు అతీతంగా నిలుపుదలకు భాగస్వామ్యులు కావాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కోట్రేష్, పట్టణ ఇంచార్జ్ నరసింహులు, గుమ్మగట్ట మండల కార్యదర్శి తిప్పేస్వామి, నాయకులు నీరంజన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నా ర్లు.

ముస్లీంలకు ఇఫ్తార్ విందు ఇచ్చిన వార్డు సభ్యుడు వశికేరి మల్లికార్జున

-రంజాన్ మాసంలో అందరికీ మంచి జరుగాలని ఆకాంక్ష

ముస్లీంకు ఇఫ్తార్ విందు ఇస్తున్న 15వ వార్డు సభ్యుడు వశికేరి మల్లికార్జున

ఉరవకొండ, మార్చి 24 ప్రభాతవార్త

పట్టణంలోని శివరామిరెడి కాలనీలోగల ఆయేషా మజీదులో ముస్లీంలకు ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ 15వ వార్డు సభ్యుడు వశికేరి మల్లికార్జున మత సామరస్యాన్ని చాటుతూ ఇఫ్తార్ విందు ఇచ్చారు. గురువారం ఆకాశంలో నెలవంక కనిపించడంతో రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభంకాగా శుక్రవారం తొలిరోజు ఉపవాస దీక్షలు చేపట్టి సాయంత్రం ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లీంకు తొలుత రంజాన్ మాసం ప్రారంభం శుభాకాంక్షలు తెలిపిన వశికేరి మల్లికార్జున వారికి స్వయంగా భోజనం వడ్డించారు. పవిత్ర రంజాన్ మాసంలో అందరికీ మేలు జరుగాలని ఆకాంక్షించగా ముస్లీంలు ఆయనకు ప్రతి ఏడాది రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందు ఇస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ యం.నరసింహులు, మాజీ జెడ్పీటీసీ ఎస్.తిప్పయ్య, వైసీపీ పట్టణ అధ్యక్షులు సి.ఓబులేసు, ఎంపీటీసీ ఈడిగ ప్రసాద్, వార్డు సభ్యులు చేజాల ప్రభాకర్, వాణి విద్యా నికేతన్ కరస్పాండెంట్ రఘురాములు, వైసీపీ నాయకులు ధనుంజయ, జోగి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమీషనర్ బదిలీ

కమీషనర్ వెంకటేశ్వరరావు

హిందూపురం టౌన్, మార్చి 24 ప్రభాతవార్త

హిందూపురం మున్సిపల్ కమీషనర్ డాక్టర్ కోడెల వెంకటేశ్వరరావును నరసాపురంకు బదిలీ చేస్తూ శుక్రవారం ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. 2020 అక్టోబర్ 19న ఆయన హిందూపురం మున్సిపల్ కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు. కాగా కమీషనర్ వెంకటేశ్వరరావు పదవీకాలంలో రైల్వేరోడ్డు విస్తరణ పనులు, చౌడేశ్వరికాలనీ వద్ద వెల్‌కంపార్కుతో పాటు వరద సమయంలో పట్టణ ప్రజలకు ఉత్తమసేవలు అందించి వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు.

వైభవంగా చౌడేశ్వరిదేవి జ్యోతుల మహోత్సవం


ప్రత్యేక అలంకరణలో చౌడేశ్వరిదేవి

హిందూపురం టౌన్, మార్చి 24 ప్రభాతవార్త

హిందూపురం మున్సిపల్‌పరిధిలోని ముద్దిరెడ్డివల్లిలో వెలసిన శ్రీచౌడేశ్వరిదేవి అమ్మవారి జ్యోతుల మహోత్సవం శుక్రవారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా చౌడేశ్వరిదేవి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం ప్రారంభమైన పూజా కార్యక్రమాల్లో హిందూపురం పట్టణ, పరిసర గ్రామాల ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

జ్యోతుల మహోత్సవంలో పాల్గొన్న భక్తులు

కాంగ్రెస్ నాయకులు నిరసన

హిందూపురం, మార్చి 24 ప్రభాతవార్త

నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

కాంగ్రెస్‌పార్టీ జాతీయ అధ్యక్షులు రాహుల్‌గాంధీపై పార్లమెంట్‌లో అనర్హత వేటు వేస్తూ బిజెపి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఖండిస్తూ కాంగ్రెస్ నాయకులు శుక్రవారం స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద మోకాళ్లపై నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు బాలాజీమనోహర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుండి వస్తున్న ఆదరణ, అభిమానం చూసి ఓర్వలేక బిజెపి తమనేతపై అక్రమ కేసులు బనాయించిందని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో బావప్రకటన స్వేచ్ఛను బిజెపి కాలరాస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాయదుర్గంలో అంగరంగ వైభవంగా వినాయక చవితి వేడుకలు నిర్వహించాలి

సమావేశంలో మాట్లాడుతున్న గౌని ప్రతాఫ్‌రెడ్డి

రాయదుర్గం మార్చి 24 ప్రభాతవార్త :

ఈఏడాది అంగరంగ వైభవంగా వినాయక చవితి పండుగ నిర్వహించుకోవాలని సమావేశంలో సభ్యులు నిర్ణయించారు. రాయదుర్గం వినాయక ఉత్సవ సమితి ఆధ్వర్యంలో హిందూ మహా గణపతి ఉత్సవంకు సంబంధించి పట్టణంలోని వేణుగోపాల స్వామి దేవాలయం నందు సమావేశం వినాయక ఉత్సవసమితి అధ్యక్షుడు గౌని ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించి లోగోను ఆవిష్కరించారు. 27 లోపు హిందూ మహాగణపతి లోగోను సిద్ధ చెంచాలోగో ఆవిష్కరణ సమావేశానికి మండపం నిర్మాణ పనుల బాధ్యత అప్పగింత స్వీకర్లు, మైకులు, దప్పులు ఏర్పాటు పటాసులు ఇతర సామాగ్రిని సిద్ధం చేయడం త్రాగునీటి వసతి కల్పించడం తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశానికి సహకరించిన వేణుగోపాల స్వామి గుడి యాదవ సంఘం అధ్యక్షులు మేకల శ్రీనివాసులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

నీటి చలివేంద్రాన్ని ప్రారంభించిన లయన్స్‌క్లబ్ గవర్నర్

-ఉరవకొండ క్లబ్ సేవా కార్యక్రమాల్లో ముందుందని ప్రశంస

ఉరవకొండ, మార్చి 24 ప్రభాతవార్త

పట్టణంలోని స్థానిక ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రివద్ద ప్రధాన రహదారికి పక్కన ఉరవకొండ లయన్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మంచినీటి చలివేంద్రాన్ని శుక్రవారం లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్-316జె జె.ఆర్.చంద్రప్రకాష్‌రావు ప్రారంభించారు. అధికారిక పర్యటనలో భాగంగా ఆయన రిబ్బన్ కత్తిరించి చలివేంద్రాన్ని ప్రారంభించి పలువురికి మంచినీటిని అందించారు. ఈ సందర్భంగా గవర్నర్ జె.ఆర్.చంద్రప్రకాష్‌రావు మాట్లాడుతూ ఉరవకొండ క్లబ్ సామాజిక సేవా కార్యక్రమాల్లో దూసుకెళుతూ ఇతరులకు స్ఫూర్తినిస్తోందని కొనియాడారు. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి మంచినీటి చలివేంద్రం ప్రారంభించడం ఎంతో పుణ్యకార్యమన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు సప్తగిరి మల్లికార్జున, కార్యదర్శి బి.లక్ష్మినారాయణ, కోశాధికారి టెక్కే నజీర్‌సాబ్, వ్యవస్థాపక అధ్యక్షులు చిట్టా శ్రీధర్, రీజినల్ ఛైర్మెన్ కొమ్మసాని బాలచంద్ర, యం.విశ్వనాథ్, యం.సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

నేడు రాయదుర్గంకు రానున్న హైకోర్టు జడ్జి

-మహిళా న్యాయ అవగహన సదస్సుకు హాజరైన జడ్జి

-ఆర్డిటి సౌజన్యంతో 39 మంది జోగినిలకు పక్క గృహాలు మంజూరు

- ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్పీ కాగినేపల్లి పక్కిరప్ప

హైకోర్టు జడ్జి జస్టిస్ డి. రమేష్

రాయదుర్గం , మార్చి 24 ప్రభాతవార్త

రాయదుర్గంలో నేడు శనివారం జరుగు మహిళా న్యాయ అవగాహన సదస్సులో రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డి. రమేష్ హాజరు కానున్న సందర్భంగా జిల్లా ఎస్పీ కాగినేపల్లి పక్కిరప్ప శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రాయదుర్గంలో కార్యక్రమాలు జరిగే ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాల,

ఏర్పాట్లను పరిశీలించి మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ

మద్దాన్నేశ్వర, ఫంక్షణ్ హాల్‌లోని ఏర్పాట్లను సమీక్షించారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఎగ్జిక్యూటీవ్ ఛైర్మన్ జడ్జి డి. రమేష్ హైకోర్టు న్యాయమూర్తులు ఏవి శేషసాయి, ఎం. గంగారావు, బి. శ్యాంసుందర్, జిల్లా జడ్జి జి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మీడియాలో మాట్లాడారు. సుమారు 700 మంది మహిళలకు అవగాహన సదస్సు జిల్లా న్యాయ సదస్సు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బాల్య వివాహాలు అరికట్టడంపై మహిళా సాధికారతను, జోగినీలకు అవగాహన సదస్సులో అవగాహనకల్పించడం జరుగుతుందన్నారు. 39 మంది జోగినిలకు ఆర్డీడి సౌజన్యంతో ఇళ్లు కట్టిస్తున్నట్లు ఇందుకు సంబంధించిన పత్రాలు అందివ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం మేజిస్ట్రేట్ లావణ్య, కళ్యాణదుర్గం ఆర్డీఓ నిషాంత్‌రెడ్డి, డిఎస్పీ బి. శ్రీనివాసులు, రాయదుర్గం రూరల్ సిఐ. యుగంధర్ తదితరులు పాల్గొనా ర్లు.

తోటి వారికి సాయం చేసే గుణాన్ని ప్రతిఒక్కరూ అలవర్చుకోవాలి

- లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ జె.ఆర్.చంద్రప్రకాష్‌రావు

- 40 మంది క్షయ వ్యాధిగ్రస్థులకు పౌష్టికాహారం పంపిణీ

క్షయ వ్యాధిగ్రస్థులకు పౌష్టికాహారం పంపిణీ చేస్తున్న లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ జె.ఆర్.చంద్రప్రకాష్‌రావు, ఇతర ప్రతినిధులు

ఉరవకొండ, మార్చి 24 ప్రభాతవార్త

కోటి వారికి తమకు చేతనైనంత సాయం చేసే గుణాన్ని ప్రతిఒక్కరూ అలవర్చుకోవాలని లయన్స్‌క్లబ్ డి స్ట్రిక్ట్ గవర్నర్ జె.ఆర్.చంద్రప్రకాష్‌రావు పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో చేపట్టిన టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని స్థానిక లయన్స్‌క్లబ్ స్టడీ,

సెపక్‌తక్రా విజేతగా నిలచిన మహిళా జట్టును అభినందిస్తున్న గవర్నర్

యోగ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఉరవకొండ ప్రాంతానికి చెందిన 40 మంది క్షయ వ్యాధిగ్రస్థులకు 2వ నెల పౌష్టికాహారం పంపిణీ కార్యక్రమానికి ఆయన క్లబ్ డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సెక్రెటరీ పి.సుబ్రమణ్యంతో కలిసి ముఖ్య అతిథిగా హాజరై అందజేశారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ క్షయ వ్యాధిగ్రస్థులకు క్లబ్ సభ్యులు చేయిచేయి కలిపి 6 నెలలపాటు పౌష్టికాహారం అందిస్తుండటం అభినందనీయమన్నారు. క్షయ వ్యాధిగ్రస్థులు వైద్యుల సలహాలు, సూచనలు పాటిస్తూ క్రమం తప్పకుండా మందులువాడి వ్యాధిని నయం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు సప్తగిరి మల్లికార్జున, కార్యదర్శి బి.లక్ష్మినారాయణ, కోశాధికారి టెక్కే నజీర్‌సాబ్, ప్రభుత్వాసుపత్రి పీపీ యూనిట్ వైద్యురాలు డాక్టర్ సాహితి, పి.కౌకుంట్ల హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటరమణ, ఎస్‌టీఎస్ కుళ్లాయమ్మ, ఎస్‌టీఎల్ఎస్ మానిక్యాలరావు, ఆరోగ్య కార్యకర్తలు నిమ్మల వెంకటేష్, మోతీలాల్ నాయక్, క్లబ్ రీజినల్ ఛైర్మెన్ కొమ్మసాని బాలచంద్ర, ప్రతినిధులు చిట్టా శ్రీధర్, టి.గణేష్‌బాబు, పి.జి.ఎస్.నూర్‌మహమ్మద్, యేళ్ల ప్రభాకర్‌నాయుడు, యం.సి.నాగభూషణ, రెడ్డిమాసి సత్యనారాయణ, సి.నాగేశ్వరరావు, ప్యాపిలి జయన్న, యం.సి.జయకృష్ణ, బి.జాబీర్, కృష్ణమోహన్, యం.సురేంద్ర, వి.దాసు, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు

సెపక్‌తక్రా మహిళా విజేత జట్టుకు ప్రోత్సాహాలు అందజేత:

కర్నూల్ జిల్లా నందికొట్కూరులో జరిగిన 33వ రాష్ట్రస్థాయి మెన్ అండ్ ఉమెన్ సెపక్‌తక్రా పోటీల్లో విజేతగా నిలిచిన అనంతపురం జిల్లా మహిళా జట్టు క్రీడాకారులను లయన్స్‌క్లబ్ గవర్నర్ జె.ఆర్.చంద్రప్రకాష్‌రావు అభినందించి ప్రోత్సాహకాలు అందించారు. కాగా రాష్ట్రస్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి ఏప్రిల్ 1 నుండి 5 వరకు మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో జరిగే జాతీయస్థాయి సెపక్‌తక్రా పోటీల్లో రాష్ట్ర జట్టు నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆమిద్యాలకు చెందిన బి.యమున, తట్రకల్లుకు చెందిన సి.మానసలకు క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు చిట్టా శ్రీధర్ 10వేలు, గుత్తి లయన్స్‌క్లబ్‌కు చెందిన విరుపాక్షిరెడ్డి 5వేల రూపాయలను నగదును అందజేశారు. ఉగాది పండుగ సందర్భంగా క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన షటిల్ టోర్నమెంట్‌లో విన్నర్స్, రన్నర్స్ జట్టుకు కప్పులు, ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సామాజిక సేవా కార్యక్రమాలతోపాటు క్రీడలు, క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని అవకాశాలను అందిపుచ్చుకొని రాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు, సెపక్‌తక్రా జిల్లా అసోసియేషన్ జిల్లా ఛైర్మెన్ సప్తగిరి మల్లికార్జున, ఆమిద్యాల జెడ్పీ హైస్కూల్ పీడీ సి.మారుతీప్రసాద్, తట్రకల్లు కేజీబీవీ పీఈటీ శ్యామల తదితరులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా ర్యాలీ

- ప్లకార్డులు ప్రదర్శిస్తూ అవగాహన కల్పించిన ఆరోగ్య సిబ్బంది

ఉరవకొండలో క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా జరిగిన ర్యాలీ

ఉరవకొండ, మార్చి 24 ప్రభాతవార్త

ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఉరవకొండ పట్టణంలో ఆరోగ్య సిబ్బంది ప్లకార్డులు చేతబట్టి అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక ప్రభుత్వాసుపత్రి నుండి ప్రారంభమైన ర్యాలీ లయన్స్‌క్లబ్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ప్రభుత్వాసుపత్రి పీపీ యూనిట్ వైద్యురాలు డాక్టర్ సాహితి మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు, జ్వరంతోపాటు బరువు, ఆకలి తగ్గడం, ఉమ్మిలో రక్తం పడటం తదితరాలు క్షయ వ్యాధి లక్షణాలని వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. క్షయ వ్యాధి రోగి, తుమ్మినా, దగ్గినా క్షయ క్రిములు గాలిలో కలిసిపోయి వాటిని ఆరోగ్యవంతులు పీల్చితే వేగంగా వ్యాధి వ్యాప్తి చెందుతుందన్నారు. మద్యం, పొగ తాగే వారికి, ఎయిడ్స్ రోగులకు వ్యాధి సోకే అవకాశాలు అధికంగా ఉంటాయన్నారు. వ్యాధి సోకిన వారు 6 నెలలపాటు క్రమం తప్పకుండా మందులు వాడితే వ్యాధి పూర్తిగా నయం అవుతుందన్నారు. వ్యాధి నయం అయ్యేవరకు రోగి ఖాతాకు 500 రూపాయలను ప్రభుత్వం జమ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్తూరు ఆరోగ్య విస్తరణ అధికారి జాఫర్, ఫార్మసిస్టు బాలకృష్ణ, సూపర్‌వైజర్ కుళ్లాయమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ మాణిక్యాలరావు, కైలాసం, హెల్త్ అసిస్టెంట్లు నిమ్మల వెంకటేష్, మోతీలాల్‌నాయక్, సచివాలయం ఆరోగ్య కార్యకర్తలు లక్ష్మి, మలాశ్రీ, సుమలత, హెల్త్ ప్రొవైడర్స్ ఆనంద్‌నాయక్, శమంతకమణి, సులోచన, మమత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఐఎంఎంఎస్‌కు విద్యార్థిని ఎంపిక

విద్యార్థిని దృశ్యం

అమరాపురం, మార్చి 24 ప్రభాతవార్త

మండల పరిధిలోని గౌడనకుంట ఉన్నతపాఠశాల నందు 8వ తరగతి చదువుతున్న చేతన్‌ప్రియ అనే విద్యార్థిని ఐఎంఎంఎస్ 2022 సంవత్సరంగాను ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు కృష్ణమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థినీని ఉపాధ్యాయులు, విద్యార్థిని తల్లిదండ్రులు అభినందించారు.

27న గోరంట్లకు తరలిండి

అమరాపురం, మార్చి 24 ప్రభాతవార్త

మడకశిర నియోజకవర్గంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు ఈనెల 27న గోరంట్లలో జరిగినే యువగళం పాదయాత్ర చేపడుతున్న నారాలోకేష్ బాబు బహిరంగ సభకు విచ్చేస్తున్నారని కావునా అధిక సంఖ్యలో తరలిరావాలని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామితెలిపారు. 28 వ తేదీ న పాలసముద్రం క్రాస్ నందు యాదవ కులస్తుల చేత నారాలోకేష్ ముఖాముఖి కార్యక్రమం, 29న పెనుకొండ నందు ఎస్సీ సమాజిక వర్గానికి చెందిన వారిచే లోకేష్‌బాబు ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం నందు రాష్ట్ర టిడిపి కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధి పట్ల ఆందోళన వద్దు...

- వ్యాధి నిర్ధారణ పరీక్షలు, మందులు ఉచితం...

- వ్యాధిగ్రస్తుల పట్ల పోషకాహార సహాయ నిక్షయ మిత్రగా చేరండి

- 6మాసాల పాటు దత్తత స్వీకరణ చేయూతగా జిటిఎల్ లయన్స్‌క్లబ్

ప్రభుత్వ ఆసుపత్రి నుండి ర్యాలీ నిర్వహణ దృశ్యం

గుంతకల్లు, మార్చి 24 ప్రభాతవార్త

క్షయ వ్యాధి పట్ల ఆందోళనలు వద్దు అని, వ్యాధి నిర్ధారణకు గాను ఉచితంగా ఆయా పరీక్షలుతో పాటు వ్యాధి నివారణకు మందుల పంపిణీ చేయడం జరుగుతుండటంను సద్వినియోగం చేసుకోవాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హరిప్రసాద్, కొనకొండ్ల టిబి యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఉమామహేశ్వరిలు పిలుపునిచ్చారు. శుక్రవారం గుంతకల్లు ప్రజా వైద్యశాలలో " ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవము " ను పురస్కరించుకుని వారి పర్యవేక్షణలో గుంతకల్లు పి.పి.యూనిట్ మెడికల్ అధికారుల బృందం డాక్టర్ కళ్యాణ్‌చక్రవర్తి,డాక్టర్ అరుణ,డాక్టర్ హరితలతో పాటు ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు బృందంచే ప్రభుత్వ ఆసుపత్రి నుండి ప్రధాన రహదారి మీదుగా పొట్టిశ్రీరాములు కూడలి వద్ద మానవహారంగా ఏర్పడి క్షయవ్యాధి పట్ల అవగాహన కల్పనగా చైతన్యం కల్పిస్తూ యోగివేమన విగ్రహం వరకు ర్యాలీ సాగిస్తూ ఆసుపత్రికి చేరుకున్నారు. ఈక్రమంలోనే ఆసుపత్రిలో అవగాహన కార్యక్రమం చేపట్టి వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలంటూ రెండు వారాలకు మించి దగ్గు,జ్వరంతో పాటు రాత్రిపూట

లయన్స్‌క్లబ్ సభ్యులచే ఉచితంగా పౌష్టికాహారంను వ్యాధిగ్రస్తులకు పంపిణీ చేస్తున్న దృశ్యం

చెమటలు పట్టడం, ఆకలి లేకపోవడం, బరువు తగ్గటం వంటి లక్షణాలున్న వారి పట్ల టి.బి. నిర్ధారణ జరిగితే చికిత్స పూర్తయ్యే వరకు ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. సదరు టి.బి. వ్యాధి పట్ల అప్రమత్తత అవశ్యమని, సకాలంలో గుర్తించి మందులు వాడితే వ్యాధి పట్ల ఎలాంటి ఆందోళనలు చెందాల్సిన అవసరం లేదంటూ టి.బి.వ్యాధి నయం చేసుకోవడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ వ్యాధిగ్రస్తులలో చైతన్యం కల్పించారు. సదరు వ్యాధిగ్రస్తుల ఆదరణగా క్షయ నివారణలో భాగస్వామ్యులుగా వారికి చేయూతగా పోషకహార కల్పనలో ధాతల సహకారం కోసం (ప్రత్యేక సహాయ నిక్షయ మిత్ర (క్షయ వ్యాధిగ్రస్తుల దత్తత) సభ్యులుగా చేరాలని పిలుపునిచ్చారు.ఆ మేరకు వ్యాధిగ్రస్తులుగా ఉన్న 15మందికి గాను దత్తత సహాయకులుగా 6 మాసాలకు గాను ఉచితంగా పోషకాహారం అందించేందుకు గుంతకల్లు లయన్స్‌క్లబ్ సభ్యులు పలువురు ముందుకు రావడం శుభపరిణామమన్నారు. అలాగే వారి చేయూతగా మరికొందరు ధాతలు దత్తతకు రావాలని పిలుపునిచ్చ

ఆర్ట్స్ కళాశాలలో జాతీయ సెమినార్

అనంతపురం న్యూటౌన్, మార్చి 24 ప్రభాతవార్త

నగరంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో వాణిజ్య, నిర్వహణ శాఖ ఆధ్వర్యంలో భారత్‌లో డిజిటల్ విధ్వంసక పరిజ్ఞానాలు -దోరణులు సవాళ్లు అవకాశాలు అనే అంశంపై ప్రతిష్టాత్మకమైన రెండు రోజుల జాతీయ సదస్సు శుక్రవారం అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ సదస్సుకి తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం మాజీ రిజిస్టర్ టి.సిద్దయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ...ప్రపంచ వ్యాప్తంగా సమాచార రంగం ఉన్నత విద్యను మరింత ఆధునికం చేయడమే గాక విస్తృతమైన అవకాశాలను సృష్టించిందన్నారు. దేశ జనాభాలో 70 శాతంగా ఉన్న యువతను భారతదేశ అభివృద్ధిలో భాగస్వామ్యంగా మార్చినది సమాచార రంగమేనన్నారు. ఉన్నత తరగతులలోనే దేశ భవిష్యత్తు నిర్మాణం అవుతోందన్నారు. సాంప్రదాయ విద్యావిధానాన్ని సాంకేతిక మార్గం వైపు పరుగులు పెట్టించినది కూడా సమాచార రంగమేనన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఏ.సి. ఆర్.దివాకర్‌రెడ్డి మాట్లాడుతూ...విద్యా వ్యవస్థనే గాక మొత్తం సమాజాన్ని విప్లవాత్మకంగా ప్రభావితం చేయడంతో మానవ జీవితంలో గుణాత్మకమైన పరిణామాలు, సాంకేతికత ద్వారానే జరిగాయన్నారు. ఎస్కేయూ మాజీ ఆచార్యులు పి.బి.అప్పారాము మాట్లాడుతూ...నిరంతరం మార్పులకు లోనయ్యే సాంకేతిక రంగంలో అవకాశాలను అందిపుచ్చుకోవాలంటే విద్యార్థులు కూడా నిరంతరం తమ నైపుణ్యాభివృద్ధిని మెరుగు పరచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎస్కేయూ మాజీ రిజిస్టర్ ఏ.వి .రమణ మాట్లాడుతూ.. .ప్రపంచ ఆర్థిక రంగంలో భారతదేశాన్ని మూడవ అగ్రదేశంగా నిలబెట్టబోతున్నది సమాచార రంగమేనన్నారు. ఎస్కే యూ వాణిజ్యశాఖ ఆచార్యులు డి.ఆంజినేయులు మాట్లాడుతూ...ప్రతి దేశానికి సాంకేతిక రంగం మెదడు వంటిదన్నారు. అదే విధంగా ఆర్థిక రంగం వెన్నముక వంటిదన్నారు. సమాచార సాంకేతిక పరిజ్ఞానం పట్ల ప్రజలను చైతన్య పరచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మణిపాల్ అకాడమీ ఆచార్యులు డా.ఉమా శంకర్ మాట్లాడుతూ...కృత్రిమ మేధస్సు, భావోద్వేగ మేధస్సు యొక్క సమన్వయం ద్వారా మానవ అభివృద్ధి జరుగుతుందన్నారు. సదస్సు సంచాలకుడు డాక్టర్ లెఫ్టినెంట్ జి.రంగనాథ్ మాట్లాడుతూ .. మానవ అభివృద్ధిలో సమాచార రంగమే కీలకపాత్ర పోషిస్తుందన్నారు. సదస్సు యొక్క ముఖ్య ఉద్దేశ్యాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా విభాగాల అధిపతులు, అధ్యాపకులు, పిఆర్వో డా.శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న అతిథులు

యువత నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలి

అనంతపురం న్యూటౌన్, మార్చి 24 ప్రభాతవార్త

భారత ప్రభుత్వం కేంద్ర యువజన వ్యవహారాలు-క్రీడా మంత్రిత్వ శాఖ నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల డ్రామా హాల్‌లో జిల్లా స్థాయి నైబర్హుడ్ యూత్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఎస్పీ హనుమంతు, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయ్ భాస్కర్‌రెడ్డి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఏ.సి.ఆర్. దివాకర్‌రెడ్డి, ఎన్‌యస్‌యస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా.మురళీధర్, ప్రముఖ ఆధ్యాత్మిక గురువు జి.ఎల్.ఎస్. ప్రసాద్, సుంకర రమేష్, డైరెక్టర్, అనంతపురం అర్బన్ బ్యాంక్, ఐక్య రాజ్యసమితి అవార్డ్ గ్రహీత బిసాతి భరత్, నెహ్రూ యువకేంద్రం ప్రోగ్రాం ఇన్‌ఛార్జ్ శ్రీనివాసులు, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ విష్ణు ప్రియ, సాయి సంస్థ అధ్యక్షులు విజయసాయి, ఎన్‌ఎస్‌ఎస్‌ఎన్, కెసి సేవ సమితి అధ్యక్షులు కమాల్నాత్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత జీవన్ కుమార్, యోగా గురువు మహేష్ బాబు, ప్రజా గాయకుడు లెనిన్, యువ నాయకుడు ఆదిశేషు, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రసూల్, కోలాటం కళాకారులు కౌసల్య, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నాగశుభ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రారంభించారు. ఆ తర్వాత అతిథులు మాట్లాడుతూ...భారతదేశం జీ-20 అంతర్జాతీయ సదస్సు నిర్వహించడ చాలా గర్వకారణ మన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న వివిధ పథకాలు అమలు, ఉపయోగాలు, రాజకీ యాలలో యువత పాత్ర, స్వచ్ఛ భారత్, అయిష్మాన్ భారత్ వంటి అంశాలపై యువతి యువకులను చేర్పించడం జరిగింది. యువత నాయకత్వ లక్షణాలు పెంపొందించుకొని రాజకీయాల్లో కూడా రాణించాలని యువత వారి అభిప్రాయాలు తెలియ జేశారు. మనదేశంలో ఎక్కువ మంది యువత ఉన్నారని, యువశక్తిని రాజకీ యాల్లో ప్రజాస్వామ్య పరిరక్షణకు, దేశ నిర్మాణానికి ఉపయోగిస్తే దేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా నిలపవచ్చునన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన యువతకు ప్రశంస పత్రాలను, మెమెంటోలను అందజేశారు.

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న అతిథులు

రాష్ట్రంలో దళితులకు రక్షణ కల్పించాలి

అనంతపురం న్యూటౌన్, మార్చి 24 ప్రభాతవార్త

కాకినాడ జిల్లా తొండంగి మండలం శృంగవృక్షం గ్రామంలో ఈనెల 21న దళితవాడపై దాడిచేసి, నడిపల్లి రాము అనే యువకుడిని హత్య చేసిన అధిపత్య దురహంకారులను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కటిక జయరాం, ప్రధాన కార్యదర్శి సి.పాల్, నాయకులు రవీంద్ర, నరేష్, రజనీకాంత్, శాంతి ముని, రవీరాజ్, నాగన్న, నరసింహులు, రవి, నాగప్ప శుక్రవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తొండంగి మండలం శృంగవృక్షం గ్రామంలో జరుగుతున్న గ్రామ దేవత జాతరకు వెళ్ళిన దళిత యువకులపై కులదురహంకారంతో దాడి చేయడమేగాకుండా దళిత పేటలోకి వెళ్ళి ఇళ్లలో ఉన్నవారిపై దాడి చేసి అనేక మందిని గాయపరిచారన్నారు. ఈ దాడిలో దళిత యువకుడు నడిపల్లి రాము మరణించారన్నారు. నేడు గ్రామంలోని దళితులు భయకంపితులై బ్రతుకుతున్నారన్నారు. ఇలాంటి దారుణ సంఘటనలు జరిగినప్పుడు స్పందించకుండా కేవలం ఎస్సీలు మతం మారుతున్నారు అనే విషయం మీద స్పందించే కుహనా హిందు మత పెద్దలు స్వామీజీలు, నాయకులు ఇకనైనా బుద్ధి తెచ్చుకొని తమ వైఖరి మార్చుకోవాలని, సమాజంలో ఇలాంటి ఘటనలకు వారు కూడా బాధ్యత వహించాలని ప్రకటిస్తున్నామన్నారు. దాడికి నాయకత్వం వహించిన ముఖ్యుల్ని ఇంత వరకు అరెస్ట్ చేయకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కేసును నీరుగార్చే ప్రయత్నాలకు జిల్లా అధికారులు, సంబంధిత పోలీసు అధికారులు అవకాశం ఇస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేయాల్సి ఉంటుందన్నారు. బాధిత కుటుంబాలకు రక్షణ కల్పించాలని, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించా లని, పల్లెలో పోలీసు పికెట్ ఏర్పాటు చేయాలని కోరారు. మృతి చెందిన రాము కుటుంబానికి విశాఖపట్నం జిల్లాలో గ్యాస్ లికేజీ మరణాలకు చెల్లించిన విధంగా ఒక కోటి రుపాయిల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, ఐదు ఎకరాల భూమి, ఉద్యోగం, ఇంటి స్థలం, ఇళ్లు కట్టించి ఇవ్వాలని, ఇతర బాధితులకు రూ.20 వేలు నష్టపరిహారం చెల్లించాలని, దళిత వాడకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అనేక చోట్ల దళితులపై దుర్మార్గమైన దాడులు కొనసాగు తున్నాయని, పోలీసులు దళితు లకు రక్షణ కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. తక్కువ సెక్షన్‌లతో కేసులు నీరుగారుస్తున్నారన్నారు. ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా దళితులకు రక్షణ చర్యలు తీసుకోవాలని జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సులు ప్రకారంగా కలెక్టర్,ఎస్పీలు శృంగవృక్షం గ్రామాన్ని సందర్శించి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఈవో

అనంతపురం న్యూటౌన్, మార్చి 24 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి యం.సాయిరామ్ శుక్రవారం జిల్లాలో పలు పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉదయం కళ్యాణ దుర్గం కె.సి.ప్రభుత్వ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థులంతా యూనిఫాంలో రావడం, 8వ తరగతి విద్యార్థులు బైజ్యూస్ ట్యాబులను బాగా వినియోగిస్తుండటంపై సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే అన్ని రికార్డులను పరిశీలించారు. వంట గది ని, కూరగాయలను పరిశీలించారు. అలాగే రాయదుర్గం మండలం 74 ఉడేగోళం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. సిలబస్ పూర్తి చేశారు కానీ టీచర్లు తమ డైర్లీను అప్‌డేట్ చేయలేదని, విద్యార్థుల వర్క్, నోట్ బుక్‌లను కరెక్షన్ చేయడం లేదని, 8వ తరగతి విద్యార్థులు బైజ్యూస్ ట్యాబులను సరిగ్గా వినియోగించడం లేదని, విద్యార్థు లను టీచర్లు, టీచర్లను హెచ్ఎం సరిగ్గా పర్యవేక్షణ చేయడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే మధ్యాహ్న భోజన నాణ్యతను కూడా పరిశీలించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న హెచ్ఎంకి షోకాజ్ నోటీసు జారీ చేస్తున్నట్లు డీఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో గుత్తి డీవైఈవో శంకర ప్రసాద్, కళ్యాణదుర్గం ఎంఈవో విజయ కుమారి, రాయదుర్గం ఎం ఈవో నాగమణి, సమగ్రశిక్ష ఏఎంవో హరికృష్ణ, ఏపీవో నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం హైస్కూల్లో రికార్డులను పరిశీలిస్తున్న డీఈవో యం.సాయిరామ్

74 ఉడేగోళం హైస్కూల్లో భోజనాన్ని పరిశీలిస్తున్న డీఈవో

ఏపీవో నారాయణస్వామికి గాయలు : కళ్యాణదుర్గంలోని కెసి ప్రభుత్వ ఉన్నత పాఠశాలను డీఈవో తనిఖీ చేస్తున్నప్పుడు ఫోటోలు తీస్తున్న సమగ్ర శిక్ష ఏపీవో నారాయణస్వామి జారి కింద పడటంతో రెండు మెకాళ్లకు స్వల్ప గాయాలయ్యాయి. తన రూ.35 వేల మొబైల్ కూడా పగిలిపోయింది. అయితే తృటిలో పెద్ద ప్రమాదం తప్పడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.

తప్పిపోయిన యువతి దారుణహత్య

బుక్కరాయసముద్రం, మార్చి 24 ప్రభాతవార్త

తప్పిపోయిన యువతి దారుణహత్య కు గురైయిందన విషయం తల్లిదండ్రులకు,బందువులకు తెలియగానే ఆ కుటుంబసభ్యులు శోకస ముద్రంలో మునిగిపో యారు.కనపడ కుంటే ఎక్కడో ఒకచోట సురక్షతంగ ఉంటుందన్న తల్లిదండ్రుల ఆశలను అడియాశలుచేసింది. పోలీసులు బందువులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి నార్పల మండలం బొందలవాడ గ్రామానికి చెందిన దళిత కుటుంబానికి చెందిన నారాయణమ్మ నారాయణస్వామి దంపతులకు ఇద్దరు కుమార్తెలు పెద్దకూతురు రమాదేవి డిగ్రీవరకు చదువు కుంది నార్పల మండల కేంద్రంలో ఓ ప్రవేటు పాఠశాల నందు టీచర్‌గా పనిచేస్తుంది.ఇదే మండలం నడిమిదొడ్డి గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ జాఫర్ తో పరిచయం ఏర్పడినది.ఈ పరిచయం ప్రేమగా మారింది గత కొద్దిరోజులుగా మృతురాలు రామదేవి వివాహంచేసుకోవాలని జాఫర్‌ను ఒత్తిడిచేసింది. యువకుడు నమ్మించి రమాదేవిని బుక్కరాయ సముద్రం చెరువు దగ్గరకు తీసుకొచ్చి హత్యచేసి చెరువులో పడేశాడు.అయితే మార్చి 4వతేది రమాదేవి కనిపించడం లేదని నార్పల పోలీసుస్టేషన్‌లో అమ్మాయి తల్లిదండ్రులు ఫిర్యా దుచేశారు. మిస్సింగ్ కేసుకిందనమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు జాఫర్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా హ త్యచేసి చెరువులో పడేసినాను అని తెలి పారు,మృతదేహం గత 20రోజుల నుండి చెరువులో ఉండడంతో పూర్తిగ ఉబ్బిపోయి నది.మృతదేహానికి వైద్యులు అక్కడే శవ పంచనామ నిర్వహించారు.పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తుచేపట్టారు.

దారుణ హత్యగుకురైయిన రమాదేవి (ఫైల్‌ఫోటో)

రమాదేవి ని హత్యచేసిన హంతకున్ని ఉరితీయాలి

ఎస్సీఎస్టీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సాకేహరి

బుక్కరాయసముద్రం మార్చి 24 ప్రభాతవార్త

రమాదేవిని హత్యచేసిన జాఫర్‌ను ఉరితీయాలని ఎస్సీఎస్టీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి ఇతర దళిత సంఘలు డిమాండ్‌చేశారు.శుక్రవారం బుక్కరాయసముద్రం పోలీసుస్టేషన్ ఎదుట తాడిపత్రి అనంతపురం రహదారిపై మృతురాలు బందువులతో కలసి ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగ సాకే హరి మాట్లడుతు గత 20రోజుల క్రితం మిస్సింగ్ కేసు నమోదుచేసుకొని దర్యాప్తుచేయడంలో పోలీసుల నిర్లక్షం ఉందన్నారు. అమ్మాయి తల్లిదండ్రుల పిర్యాదుమేరకు నిందుతుడుని పోలీసుస్టేన్‌కు పిలిపించి గట్టిగా విచారించింటే దళిత మహిళ హత్యకు గురైయ్యేదికాదన్నారు. విషయం తెలుసుకున్న అనంతపురం ఆర్‌డిఓ మధుసూదన్,తహశీల్దార్ మోహన్ కుమార్ సంఘటన స్థలానికి చేరేకొని మృతురాలు కుటుంబానికి న్యాయం చేస్తాం. ఎఫ్ఐఆర్ నమోదు చేసిన వెంటనే ప్రభుత్వం నుండి వచ్చే రాయితీలు ఆకుటుంబానికి అందజేస్తాం నిత్యవసర సరుకులు,4,12 500 నగదు, 5ఎకరాల భామి,అర్హతను బట్టి ప్రభుత్వ ఉద్యోగం, 5 సెంట్లు ఇంటిస్థలం కుటుంబానికి అందజేసి పోలీసుల విచారణ ప్రకారం నిందుతుని శిక్షిస్తామన్నారు. హామి ఇవ్వడంతో ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ ధర్నా కార్యక్ర మంలో ఎంఆర్ పిఎస్‌నాయ కులు చిన్నఆంజనేయులు, తిరుపాలు, యల్లన్న బాలపెద్దన్న, చంద్ర,వెంకటేష్, రామక్రిష్ణ, గణేష్‌నాయక్, కుటుంబ సభ్యలు తదితిరులు పాల్గొన్నారు.

మృతురాలు రమాదేవి బందువులతో మాట్లడుతున్న ఆర్‌డిఓ మధుసూదన్

29 లోపు ధృపత్రాలను అందజేయండి

అనంతపురం న్యూటౌన్, మార్చి 24 ప్రభాతవార్త

గత నెల 5న జరిగిన నేషనల్ మీన్స్-కం-మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షకు హాజరైన విద్యార్థుల సర్టిఫికెట్‌ల తనిఖీల నిమిత్తం విద్యార్థుల జాబితాని ఈ కార్యాలయం వెబ్‌సైట్‌లో ఉంచామని, ఆ లిస్ట్‌లో పేరున్న విద్యార్థులు ఈనెల 29 లోపు కుల, ఆదాయ, 7వ తరగతి మార్కుల శాతమును ధృవీకరించే పత్రము, అంగవైకల్యం ఉన్న విద్యార్థులు వైకల్యము ధృవీకరించు పత్రం, ఆధార్ కార్డు నకలు తదితర హాల్‌టికెట్ జిరాక్స్ ఆఫీలతో జతపరచి సంబంధిత పాఠశాల ద్వారా డీఈవో ఆఫీసులో ఖచ్చితంగా అందజేయాలని ఏపి రాష్ట్ర ప్రభుత్వ పరీక్షల సంచాలకులు డి.దేవానందరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలి పారు. ధృవపత్రాలను గడువులోపు అందజేయని విద్యార్థుల కులం ఓసిగా పరిగణిస్తామన్నారు. తుది జాబితా విడుదల చేసిన తరువాత ఎట్టి పరిస్థితులలోనూ ఎటువంటి అభ్యర్థనలు (స్పందన, కోర్టు వ్యాజ్య ములు, లోకాయుక్త వ్యాజ్యములు) స్వీకరించబడవు అన్నారు. విద్యార్థి తల్లి దండ్రులు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని గడువు లోపు సర్టిఫికేట్లను సంబంధిత పాఠశాల హెచ్ఎం ద్వారా డీఈవో ఆఫీస్‌కి అందజేసేలా చూడాలని తెలియజేశారు.

ప్లాస్టిక్ నిషేధంలో భాగంగా పలు షాపులపై ఆకస్మిక దాడులు

- నగర అభివృద్ధి పనులపైన ప్రజారోగ్యాధికారులతో సమావేశం - నగరపాలక సంస్థ పరిధిలోని కట్టడాలపై పట్టణ ప్రణాళిక మరియు ప్లానింగ్ కార్యదర్శులతో సమావేశం

అనంతపురం, మార్చి 24, ప్రభాతవార్త

నగరపాలక సంస్థ కమిషనరు ఆదేశాల మేరకు ఈ రోజు నగరంలోని పలు షాపులపై ప్లాస్టిక్ రైడ్లు జరపడం జరిగినది. ఇందులో భాగంగా రాజురోడ్ నందు మహవీర్ మరియు మహాలక్ష్మి షాపులపై రైడ్లు నిర్వహించి ప్లాస్టిక్‌ను సీజ్ చేసి ఒక్కో షాపుకు పదివేలు జరిమానా విధించడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనరు రమణారెడ్డి మాట్లాడుతూ మొదటి విడత పదివేలు జరిమానా విధిస్తామని ఎవరైనా రెండవసారి అమ్మినచో వాళ్ల ట్రేడ్ లైసెన్స్ రద్దు చేసి మరియు వాళ్లు ఎక్కడ కూడా వ్యాపారం చేసుకొనడానికి వీలులేకు ండా లైసెన్స్‌ను పూర్తిగా రద్దుచేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రమణారెడ్డి, నగరపాలకసంస్థ కార్యదర్శి సంఘం శ్రీనివాసులు, ఎం హెచ్ఓ గంగాధర్‌రెడ్డి, సి.ఓ.లు, శానిటేషన్ సెక్రటరీలు పాల్గొన్నా రు. తదుపరి నగరంలో చేపడుతున్న మరియు చేపట్టబోతున్న వివిధ అభివృద్ధి పనులపై ఇంజనీరింగ్ సిబ్బందితో అకౌంట్ సెక్షన్ విభాగం వారితో సమీక్షా సమావేశమును నేడు కమిషనర్ ఛాంబర్ నందు నిర్వహిం చారు. అభివృద్ధి పనులకు సంబంధించి పనులను నాణ్యతతో మరియు త్వరితగతిన పూర్తిచే యాలని వాటికి సంబంధించిన బిల్లులు ఎప్పటికప్పుడు క్లియర్ అయ్యేలా చూడాలని అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్ర మంలో ఎస్.ఈ. సతీష్‌చంద్ర, ఈఈలు రామ్మోహన్‌రెడ్డి, చంద్రశే ఖర్,డీ.ఈలు, ఎ.ఈ.లు పాల్గొన్నారు. అంతకు ముందు ఉదయం నగరపాల క ఆరోగ్యాధికారి గంగాధర్‌రెడ్డి, డి.ఈ. రాంప్రసాద్‌తో సమావేశం నిర్వహించి పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టిసారిం చాలని సూచించారు. సాయంత్రం టౌన్‌ప్లానింగ్ సిబ్బంతితో సమావేశమైన కమిషనర్ రమణారెడ్డి పట్టణ ప్రణాళిక విభాగాని సంబం ధించిన అంశాలపైన వివరాలను తెలుసుకుంటూ పలు సూచనలు చేశారు. ప్రతి వార్డు ప్లానింగ్ కార్యదర్శి ఉదయం నుండి ఫీల్డ్‌లో ఉండేలా చూడాలని ఎసిపి శ్రీనివా సులును ఆదేశించారు.

షాపులలో తనిఖీ చేస్తున్న దృశ్యం

మాట్లాడుతున్న కమిషనర్ జి.రమణారెడ్డి

కేజీబీవీల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

అనంతపురం జిల్లా సమగ్రశిక్ష డిపిసి-ఏపిసి యం.సాయిరామ్

అనంతపురం న్యూటౌన్, మార్చి 24 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఉన్న 32 కేజీబీవీల్లో 2023- 2024 విద్యా సంవత్సరానికి 6,11వ తరగతులలో ప్రవేశం కోసం,7,8, 9వ తరగతులలో మిగిలి ఉన్న సీట్ల భర్తీ కోసం ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వాని స్తున్నట్లు అనంతపురం జిల్లా సమగ్రశిక్ష డిపిసి-ఏపిసి యం. సాయిరామ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 28వ తేదీ నుంచి ఏప్రిల్ 20వ తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖా స్తులు స్వీకరిస్తున్నామన్నారు. అనాథలు, బడి బయట పిల్లలు, డ్రాపౌట్లు (బడి మానేసిన వారు), పేద, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, బిపిఎల్ బాలికలు మాత్రమే దరఖాస్తులు చేసుకోవడానికి అర్హులన్నారు. ఆన్‌లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులను మాత్రమే అడ్మిషన్ కోసం పరిగణిస్తామన్నారు. దరఖాస్తును సంబంధిత వెబ్‌సైట్ ద్వారా పొందు వచ్చునన్నారు. ఎంపికైన విద్యార్థులకు ఫోన్ మిస్సెజ్ ద్వారా సమాచారం అందుతుందని, సంబంధిత కేజీబీవీ నోటీసు బోర్డులో జాబితాలు ప్రచురి స్తామన్నారు. మరిన్ని వివరాలకు 9000204935 నెంబర్‌కి ఫోన్ చేసి సంప్రదించాలని కోరారు.

డిపిసి-ఏపిసి యం.సాయిరామ్

క్షయ నిర్మూలనకు అందురూ సహకరించాలి - డాక్టర్ దయాకర్

ఆత్మకూరు, మార్చి 24 ప్రభాతవార్త

ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వైద్య సిబ్బంది శుక్రవారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వైద్యులు దయాకర్ మాట్లాడుతూ క్షయ వ్యాధి అంటు వ్యాధి అని అన్నారు. దగ్గినప్పుడు,తుమ్మినపుడు క్షయ క్రిములు గాలి ద్వారా వ్యాపిస్తాయని తెలి పారు.రెండు వారాలకు మించి దగ్గు,బరువు తగ్గడం,ఆకలి లేకపోవడం, ఉమ్మిలో రక్తం పడటం తదితర లక్షణాలు కనపడితే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి చికిత్స పొందాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో క్షయ వ్యాధి రోగులకు ఖరీదైన మందులు ఉచితంగా ఇస్తామన్నారు.క్షయ రోగులకు 6 నెలలు నుండి 18 నెలలు పాటు వైద్య చికిత్స ఉచితంగా అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సబీహా సుల్తానా,సిబ్బంది నాగేశ్వరయ్య, చంద్రావతి, బాబా సాహెబ్, మహేశ్వరి,అలివేలమ్మ,ప్రీతి,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

క్షయ నిర్మూలణకై ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

నాయీ బ్రాహ్మణులకు ఎమ్మెల్సీసీటు..!

- లోకేష్‌బాబుకు ధన్యవాదాలు తెలిపిన నాయీ బ్రహ్మణులు

ఆత్మకూరు, మార్చి 24 ప్రభాతవార్త

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు కదిరి నియోజవర్గంలో చెప్పట్టు తున్న యువగళం పాదయాత్రలో భాగం గా ఏర్పాటు చేసిన బీసీ నాయకులతో ఏర్పాటుచేసిన సమావేశం లో లోకేష్‌బాబు మాట్లాడుతూ రాబోవు కాలంలో నాయీ బ్రహ్మణులకు ఎమ్మెల్సీ పదవి ఇస్తానని ప్రకటిం చడంతో నాయీ బ్రహ్మణులు హర్షవ్యక్తం చేశారు.దీంతో మండలంలోని నాయీ బ్రహ్మణులు చంద్రబాబు నాయుడు, లోకేస్‌బాబు చిత్రపట్టాలకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా నాయీ బ్రహ్మణ సాధికార రాష్ట్ర కమిటీ సభ్యులు ఆనంద్ మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ఎమ్మెల్సీ సీటు ఇస్తామని హామీ ఇచ్చి మాట తప్పారని మండిపడ్డారు.తెదేపా నాయకులు మా కులంకు ఎమ్మెల్సీ ఇస్తామని హామీ ఇచ్చారు కావున టిడిపి రాబోయే ఎన్నికల్లో నాయీ బ్రహ్మణులు ఓట్లువేసి, వేయించి తెలుగుదేశం పార్టీని గెలిపిస్తామని వాగ్దానం చేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయీ బ్రహ్మణులు సర్దానప్ప,శ్రీరాములు, తిరుపాలు, నీలకంఠ,సతీష్, ధనుంజ య్య, తదిత రులు పాల్గొన్నారు.

లోకేష్‌బాబును కలసిన నాయీ బ్రహ్మణ నాయకులు ఆనంద్

రాత్రి,పగలు కలిపి 7 గంటలు సరఫరా

- ఎండిపోతున్న పంటలు

ఆత్మకూరు, మార్చి 24 ప్రభాతవార్త

రైతులకు 9 గంటలు విద్యుత్ నిరాటంకంగా ఇవ్వాల్సి ఉండగా కనీసం 7 గంటలు కూడా ఇవ్వడం లేదని రైతులు ఆందోళన, నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆత్మకూరు మండల ంలో విద్యుత్ సరఫరా సరిగా లేదని దీంతో రైతులు సాగుచేసిన పం టలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తంచేస్తూ ట్రాన్స్‌కో ఏఈకి రైతులు వినతిపత్రాన్ని అందజేశారు.రైతులు పోతిరెడ్డి,జయచంద్రారెడ్డి మాట్లాడుతూ కరెంట్ సక్రమంగా లేకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని,వేరుశెనగ,మెక్కజోన్న,వరి,కూరగాయ పంటల దిగుబడి తగ్గిపోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.వరి పంట కరెంట్ సక్రమంగా లేక నీరుందక పాడైపోతుందన్నారు.రైతులకు 9 గంటలు కరెంట్ పగలు,రాత్రి కలిపి ఇస్తున్నామని అధికారులు చెప్పుతున్న,వాస్తవంగా 7 గంటలు కూడా రైతులు విద్యుత్ అందడం లేదని రైతులు వాపోతున్నారు. వేలాది రూపాయలు ఖర్చుచేసి సాగుచేసిన పంటలు రైతులకు అందాలంటే సక్రమంగా కరెంట్‌ను రైతులకు అందించి అదుకోవాలని విద్యుత్ అధికారులను రైతులు కోరారు.ఈ కార్ య్రమంలో మండల రైతులు బుసిరెడ్డి,బైపొండ్డి,విజయభాస్కర్‌రెడ్డి,వెంకటేసు,దినేష్‌రెడ్డి,తదితర రైతులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌కో ఏఈకి వినతిపత్రం అందిస్తున్న ఆత్మకూరు రైతులు

సిద్ధరామయ్య బళ్లారి నుంచి పోటీ చేయాలి - మాజీ మంత్రి ఎం.దివాకర్‌బాబు వినతి

బళ్లారి, మార్చి24, ప్రభాతవార్త ; మాజీ సీఎం, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సిద్ధరామయ్య ఈసారి బళ్లారి నుంచి పోటీ చేయాలని జిల్లా కాంగ్రెస్ తరపున తాను విజ్ఞప్తి చేస్తున్నట్లు మాజీ మంత్రి ఎం.దివాకర్‌బాబు తెలిపారు. బళ్లారిలో శుక్రవారంనాడు పత్రికాగోష్టిలో మాట్లాడిన ఆయన బళ్లారి సిటీ అసెంబ్లీ క

04ATP24_04ATP24.qxd 24-03-2023 PM 10:44 Page 1

లోకేష్ పాదయాత్రను చూసి వైసిపి నాయకులకు మైండ్ బ్లాక్

- మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

ఓబుళదేవరచెరువు, మార్చి 24, ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రను చూసి వైసిపి నాయకులకు మైండ్ బ్లాక్ అవుతోందని మాజీ మంత్రి, పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. ఓడిచెరువు మండలంలో శుక్రవారం యువగళం పాదయాత్రలో భాగంగా లోకేష్ పాల్గొనబోయే బహిరంగ సభ ఏర్పాట్లను పల్లె రఘునాథరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ఏపిలో వైసిపికి వ్యతిరేక పవనాలు వీస్తున్నాయన్నారు. సైకోపోవాలి సైకిల్ రావాలని ప్రజలు బలంగా కోరుకుంటున్నారని ఇందుకు ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలే నిదర్శనం అన్నారు. దేవుడు కూడా తెలుగుదేశం వైపే ఉన్నాడు కాబట్టి ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపికి విజయంతో ప్రారంభం అయిందన్నారు. బీసిల నమ్మకద్రోహి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న యువగళానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఇకపై జరిగే పాదయాత్రను కూడా విజయవంతం చేసేలా టిడిపి శ్రేణులు పాల్గొనాలన్నారు. అలాగే పాదయాత్రలో తమతమ ప్రాంతంలోని సమస్యలను లోకేష్ దృష్టికి ప్రజలు తీసుకురావాలన్నారు. శనివారం ఓడిసి రైయిన్‌బో స్కూల్ ఎదురుగా బహిరంగ సభ ఉంటుందని ప్రజలందరూ తరలిరావాలని కోరారు. పల్లె వెంట కన్వీనర్ జయచంద్ర, మాజీ జడ్పిటిసి పిట్టా ఓబుళరెడ్డి, టిడిపి నాయకులు శివారెడ్డి, నిజాం, జాకీర్, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బడిశం రామాంజినేయులు, కంచి సురేష్; షాను, గంటా శ్రీనివాసులు, కుమార్ రాయల్, ఎస్సీ సెల్ అంజినప్ప, ఆరిఫ్‌ఖాన్, షబ్బీర్, చాంద్ బాష, అంజి న్‌రెడ్డి, ఎద్దుల కరుణాకర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, మహిళా నాయకురాల్లు మస్తా నమ్మ, భాగ్యమ్మ, మల్లీశ్వరి, అఖిలి, ముంతాజ్ ఆషాబి తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభా స్థలిలో ఏర్పాట్లపై సమీక్షిస్తున్న పల్లె

లింగ వివక్షను చూపేవారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేయాలి

- జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

అనంతపురం, మార్చి 24 ప్రభాతవార్త బ్యూరో

లింగ వివక్షను చూపే వారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి సూచించారు. స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా స్థాయి గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేదిత కమిటీ సభ్యులు మరియు సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాలల లింగ నిష్పత్తిని గమనిస్తే బాలికల శాతం తక్కువగా వుందన్నారు. జిల్లాలో ఎక్కడైనా లింగ వివక్ష జరుగుతోందని బాధితురాలు లేదా వారి కుటుంబసభ్యులు తగు ఆధారాలతో తమ దృష్టికి తీసుకువస్తే చర్యలు తీసుకుంటామన్నారు. లింగ వివక్షతను వ్యతిరేకిస్తూ ముందుకు వచ్చి ఫిర్యాదు చేసే వారికి గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేదిత చట్టం అండగా వుంటుందన్నారు. లింగ నిర్ధారణకు పాల్పడే సౌ్కనింగ్ సెంటర్లు, వైద్యులపై చట్టపరమైన కేసులు నమోదు చేసి కఠిన శిక్ష అమలు చేయాలన్నారు. మొదటి సారిగా పది వేల రూపాయల జరిమానా, మూడేళ్లు జైలుశిక్ష, రెండో సారి 50 వేలు జరిమానా, ఐదేళ్లు జైలుశిక్ష, మూడవ సారి లక్ష రూపాయల జరిమానా, ఐదేళ్ల జైలుశిక్షతో పాటు వైద్యవృత్తి గుర్తింపు శాశ్వతంగా రద్దు చేయనున్న ట్లు తెలిపారు. అలాగే గర్భస్రావాలు జరగకుండా సంబంధిత వైద్యాధికారులు చర్యలు తీసు కోవాలని కలెక్టర్ తెలియచేశారు. ఈ సమావేశంలో అడిష నల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు నాగేంద్రుడు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖా ధికారి డాక్టర్ వీరబ్బాయి, జిల్లా నోడల్ అధికారి డాక్టర్ యుగంధర్, జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సుజాత, డాక్టర్ చెన్నకేశవులు, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ హనుమన్న, ఆర్‌డిటి డైరెక్టర్ సిరెప్ప, రెడ్స్ సంస్థ భానుజా, హెడ్స్ డైరెక్టర్ విజయకుమార్, డెమో భారతి, డిప్యూటి డిమో త్యాగరాజు, హెల్త్ ఎడ్యుకేటర్లు సుబ్రమణ్యం, వేణుగోపాల్, కిరణ్‌కుమార్, లీగల్ కన్సల్టెంట్ ఆశారాణి, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

టి.బి. వ్యాధిగ్రస్తులకు మెరుగైన చికిత్సలు అందించండి

- జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

శ్రీసత్యసాయిజిల్లా(వైద్యం), మార్చి 24, ప్రభాతవార్త

ప్రపంచ టి.బి. దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఉదయం వైద్యఆరోగ్య శాఖ వారు నిర్వహించిన టి.బి.వ్యాధి నిర్మూలన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ పాల్గొని కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించారు. తొలుత స్థానిక గణేష్ సర్కిల్ నుండి కలెక్టరేట్ కార్యాలయం వరకు ప్రపంచ టి.బి. దినోత్సవం సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు, అధికారులు స్వచ్ఛంధ సంస్థల వారిచే ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ నందు మినీ కాన్ఫరెన్స్ హాలులో వైద్యాధికారులతో జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ బసంత్‌కుమార్ మాట్లాడుతూ, క్షయ వ్యాధిని 2030 నాటికి పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల న్నారు. రెండు వారాలకు మించి దగ్గు ఉండడం కానీ, జ్వరాలు కానీ వస్తుం టే ఆరోగ్య కేంద్రాలకు తెలియజేయాలన్నారు.

ప్రభుత్వ పరంగా చికిత్స 100 శాతం ఉచితంగా ఉంటుందన్నారు. రెడ్‌క్రాస్ సొసైటీ ద్వారా పరిశ్రమల తరఫున కానీ, జిల్లాలో గుర్తించిన 1300 నుండి 1400 మంది క్షయ వ్యాధి బాధితులకు ప్రతి నెల రేషన్ సరఫరా చేయడం, పోషకాహారం అందించే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. టి.బి.వ్యాధి సోకిందని, ఎవరూ భయాందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. జిల్లాలో విశ్వనాథ్ ఫౌండేషన్ ద్వారా ఇప్పటికే 114 మంది వ్యాధి గ్రస్తులను దత్తత తీసకొని వ్యాధి నిర్మూలన చర్యలు చేపడుతున్నారన్నారు. టి.బి. లక్షణాలు ఉన్నవారు డాక్టర్ వద్దకు వెళ్ళి తగిన వైద్యచికిత్సలను డాక్టర్ సలహా మేరకు ఆహారపు అలవాట్లతో పాటు పౌష్టికాహారం తీసుకో వడం వల్ల పూర్తిగా ఆరోగ్య వంతులు అవచ్చన్నారు. టి.బి. బాధితులకు ఆరోగ్యవంతమైన వారిగా తీర్చిదిద్ది జిల్లా నుండి టి.బి. వ్యాధిని శాశ్వతంగా పారద్రోలే విధంగా ప్రజల మద్దతు భాగస్వామ్యం అవ్వాల్సి ఉంటుందని ఆయన పిలుపునిచ్చారు. అంతేకాకు ండా టి.బి. వ్యాధి ఉన్న వారికి పౌష్టికాహారం, గుడ్లు, పాలు, కర్జూరం, చిక్కీ లు, మాంసకృతులు కలిగిన ఆహారాలను తీసుకోవాలని సూచించారు. టిబి రోగులకు విశిష్ట సేవలు అందించిన వైద్యసిబ్బందికి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందించారు.వివిధ పాఠశాలల్లో ప్రపంచ క్షయ వ్యాధికి సంబంధించిన క్విజ్‌పోటీలు, వ్యాసరచన పోటీలను పిల్లలకు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ డిఎంహెచ్‌ఓ డాక్టర్ సెల్వాయి సాల్మన్, డిఎల్‌టి ఆఫీసర్ డాక్టర్ జి.తిప్పయ్య, డిపిఎంఓ డాక్టర్ కె.సి.కుళ్ళాయప్ప నాయక్, డిసిహెచ్‌ఎస్ డాక్టర్ తిప్పేంద్రనాయక్, పి.హెచ్.సి మెడికల్ ఆఫీసర్ లు డాక్టర్ నాగరాజు నాయ క్, డాక్టర్ ఫణింద్ర, ఎంపిపి రమణారెడ్డి, ఎంపిడిఓ అశోక్ కుమార్‌రెడ్డి, ఎన్‌టిఇపి, వైద్యసిబ్బంది, పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ర్యాలీని ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

అకాల వర్షాలు, వడగండ్ల వల్ల నష్టపోయిన రైతులను గుర్తించి నష్టపరిహారం ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటాం - జిల్లా సంయుక్త కలెక్టర్ కేతన్‌గార్గ్

అనంతపురం, మార్చి 24 ప్రభాతవార్త బ్యూరో

అకాల వర్షాలు, వడగండ్ల వల్ల నష్టపోయిన రైతులను గుర్తించి నష్టపరిహారం ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని జిల్లా సంయుక్త కలెక్టర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. జిల్లా వ్యవసాయ కార్యాలయంలోని మీటింగ్ హాల్‌లో శుక్రవారం జిల్లాస్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ కేతన్‌గార్గ్ మాట్లాడుతూ 2022-23కు సంబంధించిన సామాజిక తనిఖీలో భాగంగా ప్రతి ఆర్‌బికెలో జాబితాను ప్రదర్శించాలని జిల్లా వ్యవసాయసలహా మండలి సభ్యులకు, అధికారులకు తెలియచేశారు. వ్యవసాయ ఉద్యానవన మరియు పశుసంవర్ధక శాఖ అధికారులు రైతులకు అందుబాటులో వుండి వారం రోజుల్లో అకాల వర్షాలకు నష్టపోయిన రైతుల వివరాలు సేకరించి వాటిని సామాజిక తనిఖీలో భాగంగా ప్రదర్శించి ఏదైనా ఫిర్యాదులు వుంటే తీసుకుని తది జాబితాను జిల్లా కలెక్టర్ ఆమోదంతో ప్రభుత్వానికి పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో కనీస మద్దతు ధరతో పప్పుశనగ పంటను ఏపి మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. కావునా ఆర్‌బికెలో నమోదు చేసుకున్నటువంటి రైతులు కొనుగోలు కేంద్రాల్లో పప్పుశనగను విక్రయించాలని ఆయన తెలియచేశారు. జిల్లాలో అకాల వర్షాల వల్ల పశువులు నష్టపోకుండా బ్యాంకు వారి సహకారంతో ఇన్సూరెన్స్ చేసే విధంగా జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి చర్యలు తీసుకోవాలని తెలియచేశారు. జిల్లా వ్యవసాయ అధికారి చంద్రనాయక్ మా ట్లాడుతూ అకాల వర్షాల కారణం గా పంట నష్టపోయిన రైతులను గుర్తించి వారి వివరాలు నమోదు చేసి ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని తెలియచేశారు. సిహెచ్‌సి ద్వారా ట్రాక్టర్ మరియు దాని పనిముట్ల పరికరాలు ఇతర యంత్ర పరికరాలను రాయితీపై ఇవ్వడం జరుగుతుం దన్నారు. ఆముదం పంట ఈ ఏడాది వైఎస్ఆర్ ఉచిత పంటల బీమా కింద నమోదు అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి వ్యవసాయ మరియు అనుబంధ స్థాయి అధికారులు, డివిజన్ నుండి సహాయ వ్యవసాయ సంచాలకులు, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా సంయుక్త కలెక్టర్ కేతన్‌గార్గ్

అంజనీపుత్ర వీరాంజనేయ నమోన్నమో

వైభవంగా ఆంజనేయుడి ఉత్సవాలు - వేలాదిగా తరలి వచ్చిన భక్తులు - పకడ్బందిగా పోలీసు బందోబస్తు

డి.హిరేహాళ్ మార్చి 24 ప్రభాతవార్త

అంజనీపుత్ర వీరాంజనేయ నమోన్నమో అంటు భక్తులు ఆంజన్న నామస్మరణం పటించారు. కర్ణాటక-ఆంధ్ర ప్రాంతాల నుండి వేల సంఖ్యలో భక్తులు తరలవచ్చి స్వామి వారి బ్రంహోత్సవాల్లో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. వివరాల్లోకి వెళ్తే శుక్రవారం డి.హిరేహాళ్ మండలం మురడి గ్రామంలో వెలసిన ఆంజనేస్వామి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. దేవాదాయ శాఖ ఈఓ నరసింహారెడ్డి స్వామివారి ఉత్సవాలు పర్యవేక్షిస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండ సౌకర్యాలు కల్పించారు. అర్చకులు వేకువ జామునే మూలవిరాట్ విగ్రహాన్ని ప్రత్యేక గంగాజలంతో శుద్ధిచేసి శుభ్రపరిచి అలంకరించారు. అనంతరం అర్చకులు సుప్రభాతసేవతో స్వామివారికి పూజలు మొదలు పెట్టి నైవేద్యం, ఆకుపూజ, కుంకుమార్చన, పుష్పాభిషేకం, మహామంగళారుతి లాంటి ప్రత్యేక పూజ లుచేసి భక్తులకు ప్రసాధాలు పంచిపెట్టారు. సాయంకాలం అనాదిగా వస్తున్న సంప్రాదాయబద్ధంగా నిర్వహించే స్వామివారి తేరును అర్చకులు భక్తులతో కలసి అంగరంగ వైభవంగా అలంకరించి బ్రంహోత్సవాలకు రథోత్సవంను సిద్ధంచేశారు. ముందుగా సాంప్రాదాయ ప్రకారం మొక్కుబడి ఉన్న భక్తులు స్వామివారికి గండాదీపాలు మోసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఉత్సవమూర్తులైన స్వామివారి విగ్రహాలను తేరులో ఉంచి పూజలు నిర్వహించి పువీధుల్లో భక్తులు కోలాహలంతో స్వామివారి రథంను స్వామివారి ఆలయ సమీపంలోని పాదుకట్టకు చేరుకుంది. అక్కడ పూజల అనంతరం భక్తులు స్వామివారి తేరును తిరిగి పురవీధల గుండా స్వామివారి నామస్మరణం పటిస్తూ ఆలయ ప్రాంగణంకు చేర్చారు. ఆయా ప్రాంతాల నుండి విచ్చేసిన భక్తులు స్వామివారికి పూజలు చేయించి మొక్కులు తీర్చుకు న్నారు. స్వామివారి బ్రంహోత్సవాలను పురస్కరించుకుని భక్తులు కోలాట, బజనలు, నాటకాలు లాంటి పలు సాంస్కృతిక నిర్వహించారు. శనివారం రాత్రికి లంకాదహనం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఈఓ తెలిపారు. స్వామివారి బ్రంహక్షత్సవాల్లో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకో కుండా డి.హిరేహాళ్ ఎస్.ఐ.రామకృష్ణారెడ్డి తన సిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పాటుచేశారు.

స్వామివారి రథోత్సవంలో జనసంద్రం

ప్రత్యేక అలంకరణలో ఆంజనేయస్వామి

భక్తజనం మధ్య పురవీధుల్లో కదులుతున్న స్వామివారి తేరు

సీనియర్ జర్నలిస్టు శ్రీనాథ్‌రెడ్డికి నివాళులు అర్పించిన వై.విశ్వేశ్వర్‌రెడ్డి, అనంత జర్నలిస్టులు

అనంతపురం, మార్చి 24 ప్రభాతవార్త బ్యూరో

సీనియర్ జర్నలిస్టు, ఏపి ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్ దేవి రెడ్డి శ్రీనాథ్‌రెడ్డికి ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వ ర్‌రెడ్డి, అనంతపురం సీనియర్ జర్నలిస్టులు నివాళులు అర్పిం చారు. గత బుధవారం రాత్రి హైదరాబాద్‌లో ఆయన అనారో గ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వే శ్వర్‌రెడ్డి, బెస్త కార్పోరేషన్ డైరెక్టర్ కె.వి.రమణ, వైసిపి నాయకులు వై.మధుసూదన్‌రెడ్డి, మహావీర్ ఎలక్ట్రానిక్స్ అధినేత శ్రీనాథ్‌రెడ్డి, ఇతర అనంతపురం జర్నలిస్టులు కె.రామకృష్ణ, హెచ్.ఆజాద్, తలారి రామాంజనేయులు, రాచమల్లు భోగేశ్వర్‌రెడ్డి, యాడికి చంద్రశేఖర్, తదితరులు వారి స్వగ్రామమైన కడప జిల్లా సింహాద్రిపురం మండలం కొరుగుంటపల్లి గ్రామానికి శుక్రవారం వెళ్లి శ్రీనాథ్‌రెడ్డి భౌతికదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ దాదాపు నాలుగు దశాబ్దాలుగా జర్నలిస్టుగా పనిచేసిన శ్రీనాథ్‌రెడ్డితో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకు న్నారు. సుదీర్ఘకాలంగా కడప, హైదరాబాద్‌లో ఇండియన్ ఎక్స్‌ప్రెస్ గ్రూప్, బిబిసి, సాక్షి మీడియాలో జర్నలిస్టుగా వుండి సేవలందించారని కొనియా డారు. ఆయన మృతి జర్నలిస్టు రంగానికి తీరనిలోటని విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆయనతో పాటు వైసిపి నాయకులు భరత్‌రెడ్డి, శ్రీనివాస్, తదితరులు నివాళులు అర్పించారు.

శ్రీనాథ్‌రెడ్డి భౌతికదేహం వద్ద నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి, వైసిపినేతలు, ఇతర అనంతపురం జర్నలిస్టులు

శ్రీనాథ్‌రెడ్డి సతీమణిని పరామర్శిస్తున్న జర్నలిస్టులు

అధికారుల నిర్లక్ష్యమా.. ప్రజాప్రతినిధుల అలసత్వమా..

(మొదటి పేజీ తరువాయి) పర్యవేక్షణ మరువటమే కారణమా.. ప్యాకాల్టీల సమస్యా.. స్థలాలను పొందిన వ్యాపారులు పరిశ్రమలు నెలకొల్ప లేకపోవటమా.. అన్నది తేలాల్సి వుంది.

నిరుద్యోగ యువతలో నిరాశ..

వస్త్రవ్యాపార రంగంలో రెండవ ముంబాయిగా ప్రసిద్ధి గాంచిన పామిడిలో టెక్స్‌టైల్ పార్కు మూతపడటంతో నిరుద్యోగ యవతలో నిరాశ నెలకొందని తిరిగి పార్కును ప్రారంభిస్తే పట్టణంలో పూర్తిగా టైలరింగ్‌పై ఆధారపడిన నిరుద్యోగ యువతలో ఆశలు చిగురించి పూర్వవైభవాన్ని సంతరించుకునే అవకాశముంది. అప్పటి కాంగ్రేస్ పార్లమెంట్ సభ్యులు ఇప్పటి అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి, అప్పటి టెక్స్‌టైల్ పార్కు డిప్యూటీ డైరెక్టర్ ప్రస్తుత అనంతపురం పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్య, అప్పటి శాసనమండలి ప్రభుత్వ విప్ వై.శివరాంరెడ్డి అయన సోదరుడు ప్రస్తుత గుంతకల్లు శాసనసభ్యులు వై.వెంకట్రామిరెడ్డి, అప్పటి కాంగ్రేష్ జిల్లా నేత ఇప్పటి వైసీపీ జిల్లా నేత, ఏడిసిసి బ్యాంకు మాజీ చైర్మెన్ పామిడి వీరాంజనేయులు స్పందించి సంబందిత అధికారుల సమన్వయంతో ప్రభుత్వంతో చిర్చించి మూతపడ్డ టెక్స్‌టైల్ పార్కును తిరిగి ప్రారంభించటానికి చర్యలు చేపట్టి పామిడి పట్టణాభివృద్ధికి తోడ్పాటును అందించి ప్రజాసంక్షేమానికి కృషి చేస్తూ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలను కల్పించాల్సిన అవసరం ఎంతైనావుందని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

ఎంపీ తలారి రంగయ్య గారూ.. నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఎక్కడ..

అనంతపురం ఎంపీ తలారి రంగయ్య గారూ.. టెక్స్‌టైల్ పార్కులో నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఎక్కడుందని పలువురు ప్రజలు వాఖ్యానిస్తున్నారు. 2020 జనవరి 21న అప్పటి జిల్లా కలెక్టర్ గంధం చంద్రుడుతో కలిసి మూతపడ్డ టెక్స్‌టైల్ పార్కును టెక్స్‌టైల్ పార్కును సందర్శించి అందులోని టైలరింగ్ పరికరాలను పరిశీలించిన పార్లమెంట్ సభ్యులు తలా రి రంగయ్య ఇక్కడ నైపు ణ్యా బివృద్ధి శిక్షణను ప్రారం భించి టైక్‌టైల్ పార్కును వృద్ధిలోకి తీసుకొస్తామని ప్రకటించిన విష యం అందరికీ తెలిసిందే. అయి తే కలెక్టర్ గంధం చంద్రుడు బదిలీపై వెళ్ళటం పార్లమెంట్ సభ్యులు ఇచ్చిన హామీని నెరవేర్చే దిశగా చర్యలు చేపట్టక పోవటం కారణంగా టెక్స్‌టైల్ పార్కులో నైపుణ్యాభి వృద్ధి శిక్షణ కళగానే మిగిలిపోతుం దా.. అన్న అనుమానాలు వ్యక్తమ వుతు న్నాయి. అప్పటి కాంగ్రేష్ ప్రభుత్వ ంలో టెక్స్‌టైల్ పార్కును ప్రారం భించిన వారంతా ప్రస్తుత వైసీపీ పాలనలో ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మె ల్సీలుగా ఉన్నప్పటికీ టెక్స్ టైల్ పార్కు తిరిగి ప్రారంభానికి నోచుకో క పోవటం విడ్డూరంగా ఉందన్నది పలువురి వాధన. స్కిల్ డెవెలె ఫ్‌మెం ట్‌పై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరరించా మని అందుకోసం ప్రభుత్వం రాష్ట్రం లోని పలు ప్రాంతాల్లో పరిశ్రమలను నెలకొల్పేందుకు చర్యలు చేపడు తున్న ట్లు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పదే పదే ప్రకటిస్తున్న నేపద్యంలో అప్పటి కాంగ్రేస్ ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులు ఇప్పటి వైసీపీ ప్రభుత్వ లోనూ ప్రజాప్రతి నిధులుగా ఉన్నటువంటి వారంతా మూతపడ్డ టెక్స్‌లైల్ పార్కును తిరిగి ప్రారంభించి అందులో నైపుణ్యాభివృద్ధి శిక్షణను ప్రరంబి.స్తారా.. లేక షరా.. మామూలే అంటూ వ్యవహరిస్తారా.. అన్నది వేచిచూ డాల్సిందే.

టెక్స్‌టైల్ పార్కు వివరాలను గంధం చంద్రుడుకు తెలియజేస్తున్న తలారి రంగయ్య (ఫైల్‌ఫోటో)

నిరుపేదలకు ఆపద్భాందవుడు పెరుమాళ్ళ జీవానందరెడ్డి

(మొదటి పేజీ తరువాయి) సాధించి చంద్రబాబునాయుడు తిరిగి ముఖ్యమంత్రి అవుతారని ఆపార్టీ సీనియర్ నాయకులు, పిజేఆర్ ట్రస్టు వ్యవస్థాపకులు పెరుమాళ్ళ జీవాన ందరెడ్డి జోస్యం చెప్పారు. తన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలియజేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు చరమగీ తం పాడే రోజులు దగ్గర పడ్డాయని అందుకు నిదర్శనం ఉపాధ్యాయ, పట్టభద్రుల, శాసనసభ్యుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులు విజయం సాధించటమే నిదర్శనం అన్నారు.

రాజకీయాల్లో అపార అనుభవాన్ని ఘడించిన చంద్రబాబునా యుడు రాజకీయ ఉద్దండు డుగా గుర్తింపు పొందారని తెలిపా రు. దేశవ్యాప్తింగా టిడిపిని విస్తరింపజేసిన చంద్రబాబునాయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, నవ్యాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రజాభ్యున్నతికి పాటుపడ్డాడని ఆయన పాలనలో ప్రజంతా సుభిక్షంగా ఉన్నారన్నారు. నేను ఎప్పటికీ టిడి పికి విధేయుడనేనని పార్టీ అభ్యన్నతికి అహర్నిశలు కృషి చేస్తూనే చంద్రబాబునాయుడును తిరిగి ముఖ్యమంత్రిగా చేసేందుకు సైనికుడిలా పోరాడుతానని పెరుమాళ్ళ జీవానందరెడ్డి తెలియ జేశారు. ఈకార్యక్రమంలో నవ్యాప్యాషన్స్ బృందం చిరంజీవి, భరత్, కరిడి కొండ సూర్యచంద్రుడు, కత్రిమల మల్లలయ్య, సుధాకార్‌నాయుడు, రామాంజనేయులు, పాలాక్షిరెడ్డి, రామలింగారెడ్డి, మారుతీవరప్రసాద్‌రెడ్డి, హనుమంత్‌రెడ్డి, శ్రీరాములు, సంజీవ, మున్నా, విజయ్ భాస్కర్, మహేష్, కొత్తపేట రాము, రామచంద్రారెడ్డి, రమణ, లక్ష్మన్న, ప్రసాద్‌రెడ్డి, నారాయణ స్వామి, రాజు, నల్లప్ప, నాగిరెడ్డి, జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కన్నుమూసిన కమ్యూనిస్టు నేత..!

(మొదటి పేజీ తరువాయి) నియోజకవర్గం నుంచి సీపీఐ అభ్యర్థిగా పోటీచేసి శాంతిని నెలకొల్పాలనే ఉద్దేశంతో చైతన్యయాత్ర చేపట్టారు. 1989 నుంచి 1994 వరకు జిల్లా వ్యాప్తంగా జరిగిన ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమంలో వీకే వెంకట్రామిరెడ్డి అత్యంత కీలక భూమిక పోషించారు. వీకే ఆదినారాయణరెడ్డి ఉద్యమ స్ఫూర్తితో ఆయన కుటుంబం మొత్తం కమ్యూనిస్టు ఉద్యమం నిర్మాణంలో భాగమయింది. వీకే సోదరి పార్వతమ్మ మహిళా ఉద్యమనేతగా రాణిం చారు. కా.వి.కె.వెంకటరామిరెడ్డి ఆయన సోదరులు వి.కె. విశ్వనాథరెడ్డి, దివంగత నేత వి.కె.సుధీర్‌రెడ్డి, వి.కె.రంగారెడ్డితో పాటు వి.కె.వెంకటరామిరిడ్డి కుమారుడు వి.కె. ప్రదీప్, కుమార్తె రాధ, వీరందరూ ఏఐఎస్ఎఫ్, కమ్యూనిస్టు ఉద్యమాలలో క్రియాశీ లకంగా పనిచేశారు. కాగా యాడికి మండలం వేములపాడు గ్రామంలో కామ్రేడ్ వి.కె.వెం కటరామిరెడ్డి మృతదేహానికి శుక్రవారం సాయంత్రం ఉరవకొండ మాజీ ఎంఎల్ఎ విశ్వేశ్వరరెడ్డి, బెస్త కార్పొరే షన్ డైరెక్టర్ కె.వి. రమణ, అనంతపురం జిల్లా కోర్టు పబ్లిక్ ప్లీడర్ రాచమల్లు హరినాథ్‌రెడ్డి, తదిత రులు నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వి.కె.వెంకటరామిరెడ్డి చేసిన సేవలను కొనియాడారు.

వీకే మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పెద్దారెడ్డి

మంత్రిగా నారా లోకేష్ హయాంలో ఫేజ్ ఇండస్ట్రీస్ కు కారుచౌకగా కట్టబెట్టారు

(మొదటి పేజీ తరువాయి) భూముల మీద విజిలెన్స్ విచారణకు ఆదేశించాలని స్పీకర్ దృష్టికి తీసుకువచ్చారు. అబద్ధాలకు రంగులు అద్ది, వాస్తవాలను కప్పిపెట్టి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు తెలుగుదేశం పార్టీ నాయకులు మానుకోవాలన్నారు. దేశంలో ఎంతో పేరుపొందిన రామగిరి గ్రానైట్‌కు సంబంధించి నసనకోట, మాధాపురం పంచాయితీలో ఎన్నో ఫ్యాక్టరీలకు లీజులు ఇచ్చారని అయితే వారెవరూ రాయల్టీలు చెల్లించడం లేదన్నారు. పలు మార్లు తాను విచారణ చేయించా లని కోరడం కూడా జరిగిందని ఈ గ్రానైట్ ఫ్యాక్టరీలో దాదాపు రూ 1000 కోట్ల కుంభకోణం జరిగిందని ఆరోపించారు. దీనిపై కూడా విజిలెన్స్ విచారణకు ఆదేశించాలని కోరారు. జిల్లా కేంద్రాలకు 10 కిమీ, మండల కేంద్రానికి 3 కిమీ పరిధిలోని ప్రభుత్వ భూములను సాగుకు కేటాయించకూడదన్న నిబంధన ఉందన్నారు.కేవలం ప్రభుత్వ అవసరాలకు మాత్రమే ఆ భూములను వినియోగించాల్సి ఉంటుంద